


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

గురువారం 13 నవంబర్ 2025


## దానవాయి గూడెం గురుకులాన్ని

# ఆదర్శ వంతంగా తయారు చేస్తాం

-రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిలి

-గురుకుల పాఠశాల అభివృద్ధికి 3 కోట్ల 80 లక్షలు మంజూరు

-దానవాయిగూడెం పాఠశాల, కళాశాల భవన మరమ్మతు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి







**ఖమ్మం రూరల్ సూర్యా మేజర్ న్యూస్:** దానవాయి గూడెం గురుకులాన్ని ఆదర్శ వంతంగా తయారు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి దానవాయిగూడెంలో టి.జి.ఎస ్.డబ్ల్యు.ఆర్. పాఠశాల, జూనియర్ కళాశాల (బాలికలు) భవన మరమ్మతు పనులకు బుధవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి శంకుస్థాపన

2లో

# సైనిక్ స్కూల్ ఏర్పాటు అర్హత పరిశీలన ...

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

-దేశవ్యాప్తంగా పిపిపి మోడ్ లో 100 సైనిక్ స్కూల్స్ ఏర్పాటు

-సైనిక్ స్కూల్ అర్హత పరిశీలనలో భాగంగా వెలుగుమట్లలోని శ్రీ చైతన్య విస్టా పాఠశాల తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం (సూర్య బ్యూరో):** కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు ఖమ్మం జిల్లాలో సైనిక్ స్కూల్ ఏర్పాటుకు అర్హత పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.సైనిక్ స్కూల్ అర్హత పరిశీలనలో భాగంగా వెలుగుమట్ల లోని శ్రీ చైతన్య విస్టా పాఠశాలను

2లో

## పోగొట్టుకున్న 30 మొబైల్ ఫోన్లను

# బాధితులకు అప్పగింత

-ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఇప్పటివరకు 2938 మొబైల్ ఫోన్లను రికవరీ

-వివరాలు వెల్లడించిన అడిషనల్ డీసీపీ అడ్మిన్




2లో




# శేషాద్రి తిరుమలకు విరాళాల వెల్లువ

-నారాయణుడికి నరేంద్రుడు రూ:8,11,116 విరాళం

-ఏసురెడ్డి దంపతులు రూ-5,55,551 అందజేత

-ఘనంగా అయ్యప్పల ఇరుముడి కార్యక్రమం

-వేలమంది భక్తులకు అన్నప్రసాద వితరణ



3లో

### బాల్య వివాహ రహిత ఖమ్మం జిల్లా

# మన అందరి లక్ష్యం కావాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఖమ్మం జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపు నిచ్చారు యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్ )సంస్థ ఆధ్వ ర్యంలో బాల్యవివాహాల నిర్మూలనకై వందరోజుల ప్రచార ఉద్యమ గోడ పత్రికను ఆయన తన చాంబర్లో ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవి వాహాలు లేని తెలంగాణ లక్ష్యం లో భాగంగా ఖమ్మం జిల్లాను బాల్య వివాహ రహిత మొట్టమొదటి జిల్లా గా తెలంగాణలో కీర్తికెక్కెలా అధికారులు స్వచ్ఛంద సంస్థలు జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు ఆడపిల్లల సర్వతో ముఖాభివృద్ధికి బాల్య వివాహాలు అడ్డుగోడలు కాకూడదని వారిని పుట్టనిద్దాం చదవనిద్దాం ఎదగనిద్దాం

2లో

# దానవాయి గూడెం గురుకులాన్ని ఆదర్శ వంతంగా తయారు చేస్తాం




మొదటిపేజీ తరువాయి

చేశారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం మున్నేరు నదికి వచ్చిన భారీ వరదల కారణంగా ఈ పాఠశాలలోని విద్యార్థులు బిక్కు బిక్కు మంటూ గడిపారని, అప్పుడు పిల్లలకు ఇచ్చిన మాట మేరకు 3 కోట్ల 80 లక్షల రూపాయలను కేటాయించడం జరిగిందని అన్నారు.లో లెవల్ పాఠశాలకు ఎర్త్ ఫిల్లింగ్ చేయడం, అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం, కాంపౌండ్ వాల్ పూర్తి చేయడం, వెయిటింగ్ హాల్, జనరేటర్ ఏర్పాటుకు 3 కోట్ల 80 లక్షల రూపాయలు వినియోగించుకోవాలని, యుద్ధ ప్రాతిపదికన కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని అన్నారు.

కాంపౌండ్ లోపల లో లెవెల్ ఉన్న భూమి అయితే ఫిల్లింగ్ పనులు సమాంతరంగా చేపట్టాలని మంత్రి తెలిపారు. క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ఇటీవలే మహిళా క్రికెట్ టీమ్ ప్రపంచ చాంపియన్ గా నిలిచిందని, బాలికలు క్రీడలలో రాణించాలని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, దానికి అనుగుణంగా ఇక్కడ అవసరమైన క్రీడా ఇన్ ఫ్రా ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు అందించాలని మంత్రి అన్నారు. బాలికలు కోరితే ఇక్కడ స్థానికంగా క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటుకు అవకాశాలు పరిశీలించాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. ప్రతి ఒక్క రూపాయి బాలికలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు డిజైన్ చేసుకోవాలని అన్నారు. పిఎస్ఆర్ ట్రస్ట్ నుంచి పాఠశాలకు గతంలో అవసరమైన ఫర్నిచర్ పంపిణీ చేశామని అన్నారు. దానవాయి గూడెం గురుకుల పాఠశాలను ఆదర్శవంతంగా తయారు చేసే బాధ్యత తీసుకుంటామని అన్నారు.పిల్లలు, తల్లిదండ్రుల కష్టాన్ని గమనించి జీవితంలో ఎదగాలని అమ్మ, నాన్న లను బాగా చూసుకోవాలని అన్నారు. ప్రతి బాలిక జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాని సాధన దిశగా కృషి చేయాలని మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మంత్రి చొరవతో బాలికల గురుకుల పాఠశాలకు నిధులు మంజూరు అయ్యాయని అన్నారు.

ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను వినియోగించుకుంటూ ఆదర్శంగా గురుకులం తీర్చిదిద్దాలని అన్నారు. గురుకులంలో చేపట్టే పనులు పూర్తి స్థాయి నాణ్యతతో ఉండాలని, ప్రిన్సిపల్ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. బాలికల క్రీడలను ప్రోత్సహిస్తూ అవసరమైన వాలీ బాల్ కోర్టు ఏర్పాటుకు ప్రతిపాదనలు సైతం సిద్ధం చేయాలని అన్నారు. ల్యాబ్ పరికరాలు అవసరమైనవి చేపట్టాలని అన్నారు. ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలను ఉన్నతాధికారులు రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ పిల్లలకు అందించే ఆహారం నాణ్యతను పరిశీలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, ఇర్రిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కళాశాల ప్రిన్సిపాల్ విజయ దుర్గ, విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న 30 మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగింత

మొదటిపేజీ తరువాయి

పోగొట్టుకున్న 30 మొబైల్ ఫోన్లను (CEIR) సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి బాధితులకు అప్పగించినట్లు అడిషనల్ డీసీపీ బి. రామానుజం తెలిపారు.పోగొట్టుకున్న/చోరీకి గురైన మొబైల్ ఫోన్ ను బాధితులు CEIR పోర్టల్ ద్వారా ఫిర్యాదు చెయ్యాలని లేకుంటే గుర్తు తెలియని వ్యక్తులు మీ ఫోన్ ద్వారా క్రైమ్ లో పాల్గొన్నట్లయితే ఫోను యజమాని కి ఇబ్బంది కలుగుతుంది,CEIR పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో మొబైల్ ఫోన్ ట్రాక్ చేసిన ఐటి సెల్ బృందం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనలతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో బుధవారం యజమానులకు అడిషనల్ డీసీపీ చేతుల మీదుగా అప్పగించారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ... సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ విధానంతో సుమారు ఎనిమిది లక్షల విలువ గల 30 ఫోన్లను ట్రేస్ చేసి, నిజమైన యజమానులకు అప్పగించినట్లు తెలిపారు.ఒక్కొక్క మొబైల్ ఫోన్ యాభై వేల నుండి 10 వేల రూపాయలు ఖరీదు గల ఫోన్లను ట్రాక్ చేయడం జరిగిందన్నారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఇప్పటికే మొబైల్ ఫోన్లు7998 పోగొట్టుకున్నట్లు CEIR పోర్టల్ ఫిర్యాదులు నమోదు కాగా 2938 ఫోన్ల ట్రాక్ ను గుర్తించి మొబైల్



ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు.ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలక పరికరం అయ్యిందని, ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్న...నగదు లావాదేవీలు చేయాలన్న మొబైల్ ఫోన్ పైనే ఆదారపడేంతగా ప్రాదాన్యం సంతరించుకుందని అన్నారు. మొబైల్ ఫోన్ ఎక్కడైనా పోగొట్టుకున్న /చోరికి గురైతే పరిస్తితి ఎలా ఉంటుందో ఊహించనవసరం కష్టమేనని అన్నారు. పోయిన ఫోన్ లను వెతికి పెట్టడానికి పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుందన్నారు. సెల్ ఫోన్ల రికవరీ లో కీలకంగా వ్యవహరించిన ఐటి సెల్ ఇన్చార్జి హేమనాథ్ , టెక్నికల్ బృందాన్ని ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ అడ్మిన్ అభినందించారు.

# సైనిక్ స్కూల్ ఏర్పాటు అర్హత పరిశీలన ...

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



మొదటిపేజీ తరువాయి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ (పిపిపి) మోడ్ లో 100 సైనిక్ స్కూల్ లు ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఖమ్మం నగరం వెలుగుమట్ల లోని శ్రీ చైతన్య విస్టా పాఠశాల సైనిక్ స్కూల్ క్రింద దరఖాస్తు చేసుకోగా, నేడు క్షేత్ర స్థాయిలో పాఠశాలను పరిశీలించడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అర్హత పరిశీలించి కమిటీ నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట నవోదయ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, కోరుకొండ సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ఎస్ఎస్ శాస్త్రి, జిల్లా విద్యా శాఖ అధికారి చైతన్య జైని, విద్యా శాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి పొంగులేటి!

## జర్పుల సింధుకు రూ. 1.75లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**కూసుమంచి : సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం కూసుమంచి మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా పలు గ్రామాల్లోని బాధిత కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు.ధర్మతండాకు చెందిన జర్పుల సింధు అనారోగ్యంతో బాధపడుతుండగా గతంలో మంత్రి ఇచ్చిన హామీ మేరకు ప్రత్యేక చొరవతో రూ. 1.75 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేశారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సహాయం అందించినందుకు ఈ సందర్భంగా వారు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా మంగళితండాకు చెందిన బానోత్ మంగ్యా నాయక్, ధర్మతండాకు చెందిన ధరావత్ రామోజీ నాయక్, చేగొమ్మ గ్రామానికి చెందిన బొలికొండ శ్రీనివాస్ తండ్రి, చిర్రా పెద్ద వెంకన్న మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు.మంగళితండాలో విద్యుత్





ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ప్రజల కష్టసుఖాల్లో తాను ఎప్పుడూ అండగా ఉంటానని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఎలప్పుడూ తోడుంటుందని మంత్రి పొంగులేటి భరోసా ఇచ్చారు.

# బాల్య వివాహ రహిత ఖమ్మం జిల్లా మన అందరి లక్ష్యం కావాలి

మొదటిపేజీ తరువాయి

అని తెలిపారు . ఎవరైనా బాల్యవివాహాలను చేయడానికి ప్రయత్నించిన సహకరించిన చట్ట ప్రకారం శిక్ష అర్హులవుతారని హెచ్చరించారు బాలల సమస్యలను 24 గంటలు పని చేసే చైల్డ్ లైన్ 1098 కి ఫోన్ చేసి తెలపాలని కోరారు.ఈ కార్యక్రమం నందు జిల్లా బాలల సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ వి రాజేష్ డిప్యూటీ డి ఎం %ఉ% హెచ్ ఓ చందు నాయక్ ఉమెన్ హబ్ బాధ్యులు సమ్రీన్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం 13 నవంబర్ 2025

# శేషాద్రి తిరుమలకు విరాళాల వెల్లువ





**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**

పురాణాలలో చెప్పిన విధంగా కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామి భక్తుల కోరికలు తీర్చడానికి ఈ పుణ్యభూమిలో 108 ప్రదేశాలను ఎంచుకొని కొలువు తీరాడని,అందులో తల్లాడ మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో శేషాద్రి కొండపై కొలువై ఉన్న స్వయంభు శ్రీ భూనీళా అళర్మేళ్ మంగ లక్ష్మి సమేత శ్రీ వేంకటా చలపతి స్వామి దేవాలయం ఒకటని భక్తుల నమ్మకం.భక్తుల నమ్మకానికి తగ్గినట్టు కోరిన కోరికలు తీరటమే కాకుండా గ్రామం నుంచి సుమారు 200 మంది కి పైగా విదేశాలకు వెళ్ళటంతో తమ వంతుగా ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్నారు.అందులో భాగంగా అమెరికాలో నివసిస్తున్న శీలం నరేందర్ రెడ్డి తండ్రి వెంకటనారాయణ రెడ్డి జ్ఞాపకార్థం ఆలయ అభివృద్ధికి,అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి నరేందర్ రెడ్డి,స్వప్న దంపతులు వారి పిల్లలైనా నాగలక్ష్మి,రఘురాం ద్వారా గ్రామంలోని తమ బంధువుల సహకారంతో ఆలయ అర్చకుడు వరప్రసాద్ ఆచార్యులు, కమిటీ చైర్మన్ అయిలూరి శేశి రెడ్డి సమక్షంలో అభివృద్ధి కమిటీ సభ్యులైన వెంకట చలపతి రెడ్డి,సామ్రాట్ రెడ్డి,శేశి రెడ్డి,కట్టా దర్గయ్య,సాయి ప్రకాష్ రెడ్డి, మాధవరావు లకు 8,11,116 రూపాయల నగదును అంద జేశారు.ఇందులో రెండు లక్షలు అన్నప్రసాద వితరణ కు,6,11,116 రూపాయలు ఆలయ ప్రాంగణంలో వేంచేసి ఉన్న 33 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహా అభివృద్ధికి ఉపయోగించనునట్లు ఆలయ కమిటీ తెలియజేసింది.అంతేకాకుండా గత కొంతకాలంగా న్యూజిలాండ్ లో స్థిరపడిన గ్రామానికి చెందిన శీలం పుల్లారెడ్డి(బిజెపి) కుమారుడు శీలం ఏసురెడ్డి,దివ్యవాణి దంపతులు ఆలయ ప్రాంగణంలో కమిటీ వారు నిర్మిస్తున్న కళ్యాణ మండపం,అభయాంజనేయ స్వామి విగ్రహానికి 5,55,551/ రూపాయల చెక్కును ఆలయ అభివృద్ధి కమిటీకి చెక్కు రూపేనా అందజేశారు.ఎంతో ఘన చరిత్ర కలిగిన పురాతనమైన దేవాలయ అభివృద్ధికి సహక రించిన నరేందర్ రెడ్డి,ఏసురెడ్డి కుటుంబ సభ్యులకు ఆలయ అభివృద్ధి కమిటీ ధన్యవాదములు తెలియజే సింది.ఘనంగా ఇరుముడి కార్యక్రమం గ్రామంలో వెంచేసి గ్రామంలో ఉన్న స్వయంభు శ్రీ వెంకట చలపతి దేవస్థానంలో బుధవారం ఘనంగా అయ్యప్ప మాల ధరించిన భక్తుల ఇరుముడి కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో హాజరైన భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిం చారు.ఈ కార్యక్రమములో దేవాలయం దర్మకర్త అయిలూరి శేషిరెడ్డి,అయిలూరి వెంకటకోటిరెడ్డి,శీలం నవీన్ కృష్ణారెడ్డి,అయిలూరి పెద్ద కృష్ణారెడ్డి (అబ్బాయిగారు), ప్రధాన అర్చుకులు ముదివర్తి వర ప్రసాద్ శార్యులు,శీలం సామ్రాట్ రెడ్డి,అయిలూరి రామశేషిరెడ్డి, అయిలూరి సాయి ప్రకాష్ రెడ్డి,అయిలూరి వెంకటచలపతిరెడ్డి, యల్లమందల సత్యనారాయణ,అయిలూరి చిన్నకృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

## కొత్త విద్యుత్ స్తంభాల పనులకు శంకుస్థాపన చేసి ,

# పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి








**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో యువ నాయకులు యుగేందర్ ప్రోత్సాహంతో 46 డివిజన్ కి సంబంధించి గత దశాబ్దాల కాలంగా పేద ప్రజలు నివసిస్తున్న ఇళ్ళ మధ్య ఉన్న విద్యుత్ స్తంభాలను అదేవిధంగా ఇళ్ళ మీదుగా ఉన్న విద్యుత్ వైర్లను తొలగించమని, రోడ్ల మధ్య రాకపోకలకు అడ్డుగా ఉన్న ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను పక్కకు జరపాలని వారి కోరిక మేరకు కార్పొరేటర్ కన్నం వైష్ణవి మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించి %=ం.8,62,897/=% ఎనిమిది లక్షల అరవై రెండు వేల రూపాయల ఎనిమిది వందల తొంబై ఏడు రూపాయలు మున్సిపల్ నిధుల నుంచి విద్యుత్ శాఖకు కొద్దిరోజుల క్రితం చెల్లించడం జరిగినది. అట్టి పనులు ఈరోజు డివిజన్ పరిధిలో జూబ్లీ పురలో కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు సౌకర్యం కోసం విద్యుత్ శాఖ వారితో మాట్లాడి అంచనాలు సిద్ధం చేపించి మంత్రి తుమ్మల గారి సహకారంతో నిధులు మంజూరు చేయించుకోవడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి జరుగుతుందని వారు తెలిపారు. ప్రజలు ఇందుకు సహకరించాలని కోరారు. అతి త్వరలో పనులు పూర్తి అవుతాయని తెలిపారు. ఇంకా మిగిలిన కొన్ని పనులకు సంబంధించి అతి త్వరలో చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు. ఈ సందర్భంగా నిరంత రం ప్రజలకు అందుబాటులో ఉంటూ శ్రమి స్తున్న విద్యుత్ అధికారులను సిబ్బందిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్ర మంలో నంబూరి రామారావు, నాగా ర్జున, క్రాంతి సింహా, సబ్ ఇంజనీర్ నాగరాజు, లైన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, లైన్ మెన్ రవి జాకీర్, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నాయకులు తొగరు భాస్కర్, బాణాల లక్ష్మణ్, కాటం కొమురయ్య కాటం యాదయ్య జెట్ట కృష్ణయ్య, మరాఠీ యాదయ్య, పుదుచ్చేరి ఆనంద్, శనిగరం ఉప్పలయ్య, దేవర వెంకన్న, విభూది సురేష్, కన్నం రమేష్, మరాఠీ బీరేష్, తుపాకుల మధు , గోనెల రవిశంకర్ సెల్వం జ్ఞానేశ్వర్, అద్దంకి ప్రసాద్ , విభూది శివ, రేగు రవీందర్ ఆరూరి నరేష్ మేకల అశోక్ వట్టి కూటి ఉమాదేవి, పగిళ్ల సీతారాములు, మాలిగ గౌరీ శంకర్, చల్లా రమేష్ పాల్గొన్నారు.

# గ్రానైట్ మార్కర్ యూనియన్ కార్తిక మాస వనభోజనాల కార్యక్రమం

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ కార్తీక మాసం వనభోజనాలు ఈనెల 17వ తారీకు సోమవారం రోజు గుర్రాలపాడు నుంచి తెల్లారిపల్లి రోడ్ లో మామిడి తోట దగ్గర కార్తీక వనభోజనాల కార్యక్రమం జరుపుకోనున్నారు. ఈ క్రమంలో ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ తరపునుంచి ప్రస్తుత పాలకవర్గ సభ్యులు ఎన్నుకొని రెండు సంవత్సరాల పూర్తవుతున్న సందర్భంగా కొత్త పాలకవర్గ సభ్యులు ఎన్నుకోటానికి బుధవారం నాడు నోటిఫికేషన్ రిలీజ్ చేశారు. గౌరవ సలహా నరేంద్ర, గౌరవ అధ్యక్షులు ఉపేంద్ర లు ఈనెల 17వ తారీకు సోమవారం నాడు ఎన్నిక ద్వారా కొత్త పాలకవర్గ సభ్యుల్ని ఎన్నుకోబడతారని తెలిపారు కావున సభ్యులందరూ వచ్చి వారి వారి ఓటు ను సద్వినియోగించుకోవాల్సిందిగా కోరారు.

# వాలీబాల్ రికార్డులు జీడి హసిని సొంతం

### - ప్రతి ఆటలో గెలిపే లక్ష్యం అంటున్న హసిని



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్:**

వాలీబాల్ రైసింగ్ స్టార్, వాలీబాల్ క్రీడలో సత్తా చాటుతూ రికార్డులు మోత మోగిస్తున్న జీడి హస్సిని. సాధారణంగా వాలీబాల్ ఎంచుకొని సాధన చేసే వారి బాలికల సంఖ్య తక్కువగా ఉంటారు. కఠినమైన క్రీడా విభాగంలో ఖమ్మం నగరానికి చెందిన జీడి హస్సిని రికార్డుల మోత మోగిస్తుంది. వరుసగా మూడుసార్లు ఎస్ జి ఎఫ్ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని అరుదైన రికార్డు దక్కించుకుంది. అదేవిధంగా సర్దార్ పటేల్ స్టేడియంలో ఈనెల 9వ తేదీన జరిగిన సీనియర్ వాలీబాల్ క్రీడా ఎంపికలలో చిన్న వయస్సు లొ తన ప్రతిభ పాట వాళ్ళతో ఎంపికై రికార్డ్ సృష్టించింది. ఖమ్మం నగరంలో హార్వెస్ స్కూల్లో ప్లస్1 చదువుతున్న జీడి హస్సిని చిన్నతనం నుండి సర్దార్ పటేల్ స్టేడియంలోని వాలీబాల్ క్రీడలో శిక్షణ తీసుకుంటుంది. తనలోని క్రీడా సామర్థ్యాన్ని గుర్తించిన కోచ్ లు భారత వాలీబాల్ జట్టులో స్థానమే లక్ష్యంగా ఈమెకు శిక్షణ ఇస్తున్నారు. భవిష్యత్తులో ఉత్తమ ప్రతిభ కనబరిచి మరెన్నో విజయాలు సాధించి భారత వాలీబాల్ జట్టులో స్థానం సంపాదించి క్రీడలో రాణించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పాఠశాల యాజమాన్యం మరియు నగర ప్రముఖులు, తల్లిదండ్రులు, బంధువులు, కోచ్ లు అభినందించారు.

# ఈనెల 22న ఐఏఎల్ ఆధ్వర్యంలో ఏఐబిఇ నమూనా పరీక్ష



**ఖమ్మం సూర్య లీగల్ న్యూస్**

న్యాయవాదుల అర్హత కోసం త్వరలో జరగనున్న అఖిల భారత బార్ ఎగ్జామ్ (ఏఐబిఈ) లో ఉత్తీర్ణులు అవటానికి సాధనలో భాగంగా నమూనా పరీక్ష ను ఈనెల 22వ తేదీన మానీర్ కాలేజ్ అప్ లా నందు నిర్వహించబడుతుందని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ (ఐఏఎల్) ఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ లతీఫ్, ఓరుగంటి శేషగిరిరావులు తెలియజేశారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణంలో ఏఐబిఈ మాక్ టెస్ట్ ఎన్రోల్మెంట్ కోసం ఆన్లైన్ లింకును వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా న్యాయవాద వృత్తులోకి ప్రవేశించిన వారు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేయాలంటే ఏఐబిఈ పరీక్ష ఉత్తీర్ణులవటం తప్పనిసరి అన్నారు . అందుకోసం ఆల్ ఇండియా బార్ అసోసియేషన్ వారు ప్రతి సంవత్సరంలో రెండుసార్లు ఏఐబిఈ పరీక్ష నిర్వహిస్తారన్నారు. న్యాయవాద పట్టా పొందినవారు రెండు సంవత్సరాల లోపు ఉత్తీర్ణుల అవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అత్యంత కఠినంగా ఉండే ఈ పరీక్షలో ఉత్తీర్ణులు అవ్వాలంటే కష్టతరమన్నారు. దీన్ని సులభతరం చేయడానికి నమూనా పరీక్షను ఖమ్మం జిల్లా కేంద్రంలోని మానేరు కాలేజ్ ఆఫ్ లా నందు ఈనెల 22వ తేదీన ఉదయం 10 గంటలకు నిర్వహించబడుతుందన్నారు. ఆసక్తి ఉన్నవారు https://forms. zoho public.in/indianassociationoflawyers1/form/IALAIBEMOCKEXAM2025/formperma/uuuVN1-9UfUq _wKA9VkTV gRwSIl9WCsX_KxdNOKQfkEతోపాటు ముమ్మడి సతీష్ 9100999344, ఎండి పర్వేజ్ 9700683404, రేగళ్ల రాకేష్ 9959913729, యు తదితరులకు ఫోన్లు ద్వారా నమోదు చేసుకో వచ్చున్నారు. పరీక్ష రాయదలచిన వారు ఉదయం 10 గంటల వరకు నేరుగా కళాశాలకు వచ్చి నమోదు కూడా చేసుకోవచ్చు అన్నారు.

# నవంబర్ 16న కమ్మ మహాజన సంఘం వనసమారాధన

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 16న జరగబోయే కార్తీక మాస వనసమారాధన ఈసారి మరింత ఘనంగా, వైభవంగా జరగనుంది. కార్యక్రమం ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. చేరుకూరి వారి మామిడి తోటలో బుధవారం జరిగిన విలేఖరుల సమావేశంలో సంఘ అధ్యక్షులు కొల్లు రఘు సత్యనారాయణ, కార్యదర్శి చావా రాము ఈ వివరాలు వెల్లడించారు. వనసమారాధన ప్రధాన లక్ష్యం సమాజంలో బంధుత్వం, ఏకతా భావం, పరస్పర అవగాహన పెంపొందించడం అని వారు తెలిపారు. "ఈ కార్యక్రమం మన సమాజ ఐక్యతకు ప్రతీక. కుటుంబాలు, పిల్లలు, మహిళలు, యువత అంతా కలిసి ఆనందం పంచుకునే వేదికగా వనసమారాధన నిలుస్తో ంది," అని పేర్కొన్నారు. ఈ ఏడాది వనసమారాధనలో భక్తి కార్యక్రమాలు, దేవతారాధనలు, పిల్లల గేమ్స్, మహిళల కోసం ప్రత్యేక పోటీలు, వంటల పోటీలు, ఫ్యాన్సీ డ్రస్ పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు, తెలుగు సంప్రదాయ కళలను ప్రతిబింబించే వినోద కార్యక్రమాలు నిర్వహి ంచనున్నారు. అదనంగా, సినీ కళాకారుల సంగీత విభా వరి, కబడ్డీతో పాటు పలు క్రీడా పోటీలు కూడా ప్రధాన ఆకర్షణలుగా ఉండనున్నాయి. తెలంగాణ సంస్కృతి, మట్టి వాసన ప్రతిబింబించేలా వేదిక అలంకరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు రూపొందించామని వారు తెలిపారు. కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో సభ్యులు, శ్రేయోభిలాషులు, మహిళలు, యువత ఈ వనసమారాధనలో పాల్గొనబోతున్నారని వివరించారు. ఈ మహోత్స వానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకా చౌదరి, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మేయర్ పునుకుల్ల నీరజ, గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, టీడీపీ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి రామనాథం, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు వంటి పలువురు ప్రజా ప్రతినిధులు, సంఘ పెద్దలు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు. "కమ్మ మహాజన సంఘం కేవలం సామాజిక వేదిక మాత్రమే కాదు, సేవా, సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువలను ముందుకు తీసుకెళు ్తన్న కుటుంబం. వనసమారాధన మన సమాజ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుంది. పిల్లలకు వినోదం, పెద్దలకు ఆధ్యాత్మిక స్ఫూర్తి, మహిళలకు గుర్తింపు కలిగించేలా కార్యక్రమాలు ఉంటాయి," అని కొల్లు రఘు సత్యనారాయణ, చావా రాము తెలిపారు. మీడియా సహకారం వల్ల సంఘ కార్యకలాపాలు మరింత విస్తృతంగా ప్రజలకు చేరుతున్నాయని, ఈ సత్సమాజ కార్యక్రమాన్ని అందరికీ చేరవేయడంలో మీడియా పాత్ర ఎంతో విలువైనదని వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని సంఘ ప్రతినిధులు తెలిపారు. నవంబర్ 16న జరగబోయే ఈ వనసమారాధనలో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, సామాజిక బంధం ఉట్టిపడేలా కార్యక్రమాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు నున్నా మాధవరావు, చిరుమామిళ్ల నాగేశ్వరరావు, మందడపు రామకృష్ణ, కొత్తపల్లి నీరజ, వై వి, బత్తిని నాగప్రసాద్, కేతినేని హరీష్, కొల్లి వెంకటేశ్వరరావు, గరికపాటి వెంకట్రావు, రావూరి సైదుబాబు, దిరిశాల వెంకటేశ్వరరావు, నున్నా నవీన్, పోటు శరత్, కమ్మ మహాజన సంఘం సంఘం వైస్ ప్రెసిడెంట్ కర్ణాటి రమాదేవి, జాయింట్ సెక్రటరీ వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మలాకుమారి, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, మేదరమెట్ల స్వరూపరాణి, నంబూరి సత్యనారాయణప్రసాద్, డా. పోతినేని భూమేశ్వర్ రావు, నల్లమల ఆనంద్, కోలేటి నవీన్, తాళ్ళూరి మురళీకృష్ణ, బండి రవికుమార్ తదితర సంఘ పెద్దలు, ప్రముఖులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

**-సంయుక్త కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో నవంబర్ 26 దేశవ్యాప్త ప్రదర్శనలు,-అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ విజ్జుకృష్ణన్**

**వైరా సూర్య ఆర్సి ః**




కొణిజర్ల:- కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి అని అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ విజ్జుకృష్ణన్ అన్నారు. బుధవారం లాలా పురం లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ విధానాలు - వ్యవసాయ రంగంలో సంక్షోభం పై చింత నిప్పు చలపతిరావు అధ్యక్షతన జరిగిన రైతు సదస్సులో విజ్జుకృష్ణన్ ప్రసంగించారు. వ్యవసాయం గిట్టుబాటు కాకపోవటం వల్ల సాగుకు రైతులు దూరం అవుతున్న పరిస్థితి నెలకొంది అని అన్నారు, పంట పండిస్తున్న రైతుకు కొన్ని సందర్భాల్లో కేజీ ఉల్లిపాయలు, టమాటాలు,ఎల్లిపాయులు కు ఒక రూపాయి ధర వస్తే వినియోగదారులకు కంపెనీలు కేజీ 100 రూపాయలు కి విక్రయం చేస్తు లాభాలు పొందుతున్నాయి అని అన్నారు, నరేంద్ర మోడీ నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపులతో లొంగి పత్తి దిగుమతి సుంకం లేకుండా దిగుమతి చేసుకుంటు మన దేశ రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలకు రూ 8110 కూడా పొందకూడ అన్యాయం చేస్తుంది అన్నారు. కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలు కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా రైతులకు కేంద్ర ప్రభుత్వం వ్రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 26 దేశవ్యాప్త ప్రదర్శనలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎనిమిది రకాల పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి నేడు కేవలం సన్న ధాన్యం కు మాత్రమే బోనస్ ఇస్తుంది అని అది కూడా రబీ సీజన్లో వరి నన్న ధాన్యం బోనస్ రైతులకు జమ చేయలేదు అన్నారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 2025 విద్యుత్ సంస్కరణల బిల్లు విద్యుత్ సరఫరా వ్యవస్థ ను ప్రైవేటీకరణ వైపు అడుగులు వేసేందుకు సిద్ధమవుతుంది అని దీని ద్వారా ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల ద్వారా ఉచిత విద్యుత్ రద్దు అవుతుంది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం రైతాంగం కు విద్యుత్ సంస్కరణల అత్యంత ప్రమాదకరం అని అన్నారు సమస్యలు పరిష్కారం కోసం ఐక్య రైతు ఉద్యమమే మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి జంగా రెడ్డి, సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ కె మీరా, వాసిరెడ్డి ప్రసాద్, రాయల వెంకటేశ్వరరావు, చింతల చెర్వు కోటేశ్వరరావు,రైతు మహిళ కో కన్వీనర్ బొంతు సమత,గుడ్డూరి ఉమా, రైతు సంఘం జిల్లా నాయకులు దొడ్డపనేని కృష్ణార్జున్ రావు, మల్లెంపాటి రామారావు, కొప్పుల కృష్ణయ్య, మేడా శరబంధి, సంక్రాంతి నర్స య్య, సంక్రాంతి పురుషోత్తం, సంక్రాంతి చంద్రశేఖర్,ద ొండ్డపాటి నాగేశ్వరరావు నల్లమోతు మోహన్ రావు, తుళ్లూరు రమేష్, ప్రతాపనేని వెంకటేశ్వరరావు తోపాటు వందలాది మంది రైతులు పాల్గొన్నారు.



# సమయపాలన, క్రమశిక్షణ ఉన్నతికి సోపానం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





విద్యార్థులకు సమయపాలన, క్రమశిక్షణ వారి ఉన్నతికి సోపానాలని, పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ విద్యారంగానికి చేస్తున్న సేవలు అభినందనీయము, ఆచరించదగినదని పెద్దవెంకటగిరి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని దొడ్డా స్రవంతి అన్నారు. పెద్దవెంకటగిరి ఉన్నత పాఠశాల విద్యార్థులకై ఉపాధ్యాయుల అభ్యర్ధన మేరకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ కుర్చీలను పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో ప్రధానోపాధ్యాయిని దొడ్డా స్రవంతి కి ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య అందజేశారు. ఈసందర్భముగా జరిగిన సమావేశంలో ప్రధానోపాధ్యాయిని దొడ్డా స్రవంతి మాట్లాడుతూ పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విశ్రాంత ఉపాధ్యాయులు పరిశ పుల్లయ్య చేస్తున్న అవిశ్రాంత సేవలు అభినందనీయమని అన్నారు. విద్యార్థులు మంచిలక్ష్యం నిర్దేశించుకొని దానికనుగుణంగా చదవాలని ట్రస్ట్ చైర్మన్ పరిశపుల్లయ్య విద్యార్థులను కోరారు. కుంచకూరి సతీష్, ఝాన్సీ కుమారి పెళ్లి రోజు సందర్భముగా వారి అబీష్టం మేరకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉపకరించేలా కుర్చీలు అందచేసినట్లుట్రస్ట్ చైర్మన్ పుల్లయ్య తెలిపారు. ఈకార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు బికోట్యా, పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీదేవి, ఉపాధ్యాయులు సువర్ణప్రసాద్, వీరబాబు, రమణ, రమేష్, కృష్ణకుమారి, రవికిషోర్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర బ్యాంకు 102సంవత్సరాలు, (యూనియన్ బ్యాంక్)





**వైరా సూర్య ఆర్సి ః**

ఆంధ్ర బ్యాంకు స్థాపించి 102 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఖాతాదారుల్లో ముఖ్యులైన లయన్ డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి లయన్ నంబూరు రామారావు యూనియన్ బ్యాంక్ మేనేజర్ కళ్యాణ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ కళ్యాణ్ మాట్లాడుతూ పదివేలకు పైగా ఖాతాదారులున్న వైరా బ్రాంచ్ అందరి ఆదరభిమానాలతో ముఖ్యంగా ఖాతాదారులతో రైతులతో ముందుకు సాగుతోందని ఆంధ్ర బ్యాంకు 102సంవత్సరాలు పూర్తి అయిందని యూనియన్ బ్యాంకు ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుందని ఈ సందర్భంగా తెలిపారు. మరిన్ని సేవలు అందించడంలో యూనియన్ బ్యాంకు ఖాతాదారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ పెరుమాళ్ళకృష్ణమూర్తి నంబూరిరామారావు మాట్లాడుతూ భారతదేశ వాణిజ్య బ్యాంకులలో ఆంధ్ర బ్యాంకు ఒకటని ఈ బ్యాంకును 1923 నవంబర్ 20న ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు మేధావి బహుముఖ ప్రజ్ఞశాలి అయిన భోగరాజు పట్టాభి సీతారామయ్య మచిలీపట్నంలోస్థాపించాడని 1980లో ఈ బ్యాంకు జాతీయం చేశారని 1981లో క్రెడిట్ కార్డులను జారీ చేయడం ద్వారా భారతదేశానికి క్రెడిట్ కార్డు వ్యవస్థను ఈ బ్యాంకు పరిచయం చేసిందని అన్నారు 2003 నాటికి నూరు శాతం కంప్యూటీకరణ 2007లో బయోమెట్రిక్ ఏటీఎంలను ఆంధ్ర బ్యాంకు భారతదేశానికి పరిచయం చేసిందని తెలిపారు పెట్టుబడులు రాబట్టడంలో ఈ బ్యాంకు ఆసియాలోనే ప్రథమ స్థానంలో ఉండేదనిఈ బ్యాంకు 102 సంవత్సరాలు పూర్తిచేసుకుని మరియు యూనియన్ బ్యాంక్ 2020ఏప్రిల్ ఫస్ట్ నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో విలీనమైందని తెలిపారు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు మేనేజర్ కళ్యాణ్ ఖాతాదారులతో రైతులతో మమేకమై రైతల లోన్లు విషయంలో డ్వాక్రా సంఘాలకు లోన్ విషయంలో మరింత పటిష్టంగా సేవలందిస్తున్నారని అభినందించారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఫీల్డ్ ఆఫీసర్ బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# స్కీనేడర్ ఎలక్ట్రిక్ ప్రైవేట్ లిమిటెడ్ చెన్నైలో 54మంది శ్రీ చైతన్య విద్యార్థుల ఎంపిక






**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖమ్మం రూరల్ మండలం స్థానిక పొన్నేకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఇటీవల నిర్వహించిన ప్లేస్మెంట్ డ్రైవ్‌లో స్కీనేడర్ ఎలక్ట్రిక్ ప్రైవేట్ లిమిటెడ్, చెన్నై సంస్థలో 54 మంది విద్యార్థులు వార్షికంగా రూ.3.6 లక్షల వేతనంతో ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డా. జె. లక్ష్మి నారాయణ తెలిపారు.స్కీనేడర్ సంస్థ హెచ్.ఆర్. శ్రీకాంత్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి పాఠ్యపుస్తక జ్ఞానంతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, కోడింగ్ మరియు తాజా టెక్నాలజీలపై అవగాహన పెంపొందించుకోవాలి. నిరంతర అభ్యాసమే విజయం సాధించడానికి ప్రధాన ఆయుధం అని సూచించారు.కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ, విద్యార్థుల కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి కోసం మొదటి సంవత్సరం నుంచే ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాము. ఈరోజు ప్లేస్మెంట్ విజయంలో అవి కీలక పాత్ర పోషించాయి. ప్రతి విద్యార్థికి మంచి వేతనంతో కూడిన ఉద్యోగం కల్పించడమే శ్రీ చైతన్య ధ్యేయం అని తెలిపారు.కళాశాల డైరెక్టర్ శ్రీమతి మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ, విద్యార్థులు ప్లేస్మెంట్ అవకాశాలకు సిద్ధమవ్వడానికి మాక్ ఇంటర్వ్యూలు, టెక్నికల్ ట్రైనింగ్‌లు నిర్వహిస్తున్నాము. ఈ కృషి ఫలితంగా ప్రతిభావంతులైన విద్యార్థులు ప్రతిష్టాత్మక సంస్థల్లో స్థానం సంపాదిస్తున్నారు అని అన్నారు.కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. సాయి గీతిక మాట్లాడుతూ, ఇంజనీరింగ్ విద్యార్థులకు అవకాశాలు విస్తృతంగా ఉన్నాయి. వాటిని సద్వినియోగం చేసుకున్నప్పుడు మాత్రమే విజయం సాధ్యం అవుతుంది. స్కీనేడర్ ఎలక్ట్రిక్ ప్రైవేట్ లిమిటెడ్ చెన్నైలో ఎంపికైన విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు" అని అన్నారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ డా. వి. సుదర్శన్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డా. రాజేష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, డిప్లొమా ఇన్‌ఛార్జి కృష్ణ ప్రసాద్, విభాగాధిపతులు డా. ప్రణతి, డా. జ్యోతి, డా. చార్యులు పాల్గొన్నారు.

# దివంగత పాత్రికేయ మిత్రునికి ఆర్థిక సహాయం



**-మండల పాత్రికేయ మిత్రులు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్న దృశ్యం**

**కల్లూరు సూర్య న్యూస్ నవంబర్ 12**

ఇటీవల కాలంలో తీవ్ర అనారోగ్యంతో మృతి చెందిన పాత్రికేయ మిత్రులు దివంగత వేము మోహన్ బాబు కుటుంబ సభ్యులు భార్య వేము రాజకుమారి, కుమారుడు వేము మధు, కుమార్తె వేము మాధురీ లకు సీనియర్ పాత్రికేయ మిత్రులు ఎస్.కె అబ్దుల్ మున్నాఫ్ ఆధ్వర్యంలో మండల పాత్రికేయ మిత్రులు చేతుల మీదుగా బుధవారం రూ,లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మోహన్ చిత్రపటానికి నివాళులర్పించి వారి ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన వేము మోహన్ పత్రికారంగంలోనికి వచ్చిన అనతి కాలంలోనే అందరి మన్ననలను చూరగొన్నాడు. మండల పాత్రికేయ మిత్రునిగా నియోజకవర్గ, జిల్లా స్టాపర్ గా పలు పత్రికలలో తన సేవలు అందించాడని అన్నారు. అతి చిన్న వయసులోనే ఆయన అకాల మరణం చెందడం, కుటుంబ పరంగా కనీసం సరైన నివాస గృహాన్ని కూడా ఏర్పాటు చేసుకోలేకపోవడం, ఇద్దరు చిన్నారులు అవడంతో చలించిపోయిన తాము కుటుంబానికి కొంత ఆర్థిక భరోసా కల్పించాలని దృఢ సంకల్పంతో చేసి తోటి పాత్రికేయ మిత్రులు దాతల సహకారంతో రూ,ఒక లక్ష రూపాయలు సేకరించి ఎస్బిఐ నందు చిల్డ్రన్ మ్యూచువల్ ఫండ్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి 10 సంవత్సరముల తర్వాత పెద్ద మొత్తంలో ఆ కుటుంబానికి అందేలాగా ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా సహకరించిన దాతలు అందరికీ వినమ్ర నమస్కారములు తెలిపారు. మోహన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. పాత్రికేయ మిత్రులు వృత్తి పోరాటంలో తమ సేవలు అందిస్తూ ఆర్థికంగా చితికి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాత్రికేయ మిత్రులు మరణిస్తే వారి కుటుంబాలు అన్యాయం అయిపోతున్నాయని వాపోయారు. పాత్రికేయులు అందరూ ఐకమత్యంతో ఒకరి నొకరు సహాయ సహకారాలు అందించుకుంటూ ముందుకు పోవాలని, పాత్రికేయ వెల్ఫేర్ ఫండ్ కోసం ప్రతి నెల ప్రతి ఒక్కరూ కొంత నగదు తయారు చేయాలని ఆ మొత్తాన్ని పాత్రికేయుల సంక్షేమం కోసం ఉపయోగించలని కార్యచరణ చేపట్టాలని నిర్ణయించారు. మోహన్ కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పాత్రికేయ మిత్రులు ధర్నాసి బాలరాజు, వేము రాంబాబు, ఉబ్బన బాబురావు, కోటా పుల్లయ్య, చెవుల నరేష్, జర్పుల సురేష్, రాసుకో సాంబ, బొల్లం శంకర్, భూక్య శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పోటీలకు శ్రీ చైతన్య విద్యార్థులు

**సూర్య ప్రతినిధి ఖమ్మం**

చదువులలోనే కాదు ఆటల్లోనూ శ్రీ చైతన్య విద్యార్థులు తమ సత్తా చాటారు.చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి లక్ష్యంగా చైతన్య విద్యాసంస్థలు. విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్యఇటీవల సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన ఖమ్మం జిల్లా క్రీడల పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికైన శ్రీ చైతన్య ఒలంపియాడ్ విద్యార్థినీ అండర్ 17 బాలికల విభాగం కబాడీలో ఉత్తరకవాటం హర్షిత, బాలుర విభాగంలో సోను ఈనెల నవంబర్ 8,9,10 లలో ఏడూర్ల గార్ల బయ్యారంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలు ద్వారా జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగింది బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తమ విద్యార్థులు చదువులోనే కాకుండా ఆటల్లోనూ ముందుంటారని రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక కావడం గర్వంగా ఉందని తెలిపారు. ఎంపికైన ప్రతి విద్యార్థికి అభినందనలు తెలియజేశారు. రాష్ట్రస్థాయి పోటీలకు శ్రీ చైతన్య




విద్యార్థులు నిలవడం ఆనందదాయకమని, ఎల్లప్పుడూ శ్రీ చైతన్య విద్యా సంస్థలు విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి తోడ్పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల డీ. జీ. యం. చేతన్ మాధుర్ , ప్రిన్సిపల్ ,టీ ఎల్,యన్ శర్మ, నాగప్రవీణ , వైస్ ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి డీన్స్ కె వి.ఆర్ ఖాజా మొయినుద్దీన్, రాజు, జోనల్ పి.ఈ.టి నాగరాజు, పాఠశాల పి. ఈ,టీ లు పాల్గొన్నారు.

# తపాలా శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## పోస్టల్ జిల్లా సూపరిండెంట్ వీరభద్రస్వామి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



తపాలా శాఖ అందించే సేవలను సద్విని యోగం చేసుకోవాలని జిల్లా పోస్టల్ సూపరిండెంట్ వీ.వీరభద్రస్వామి సూచిం చారు.మండలం లోని చెరువుమాధారం, నేలకొండపల్లి తపాలా కార్యాలయాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెరువుమాధారంలో తపాలా శాఖ కు కేటాయించిన స్థలం ను పరిశీలిం చారు.స్థలం ను మ్యూటేషన్ చేసే పనుల పక్రియను వేగవంతం గా చేపట్టాలని ఆదేశించారు. పలు రికార్డులను తనిఖీ చేశారు. వినియోగదారులతో మాట్లాడారు...తపాలా సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ... ఖమ్మం ఉమ్మడి జిల్లాలో తపాలా శాఖ కు సంబంధించిన స్థలాలను మ్యూటేషన్ చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.జిల్లాలో సుజాతనగర్, దుమ్ముగూడెం, చిరుమాదారం గ్రామాలలో శాఖకు సంబంధించిన స్థలాలు ఉన్నట్లు తెలిపారు. వీటిని ముందుగా తపాల శాఖ పరిధిలోకి తీసుకున్న తర్వాత శాఖ భవనాలు నిర్మించే ప్రక్రియను ప్రారంభిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# సంక్షేమ అధికారులు అందించే సేవలు మరువ లేనివి

## - ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



జే.వి.ఆర్ ఓసి నందు విధులు నిర్వహిస్తున్న సీనియర్ పి.ఓ అధికారి దేవదాస్ కొత్తగూడెం సింగరేణి సూపర్ బజార్ కు బదిలీ పై వెళుతున్న సందర్భంగా తీగల క్రాంతి కుమార్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.సింగరేణి సంస్థను లాభాల్లోకి తీసుక రావడానికి కార్మికులు పడుతున్న కష్టాన్ని గుర్తించి కార్మిక వర్గానికి సంస్థకు వారధిగా నిలుస్తు కార్మికులకు న్యాయబద్దంగా రావలసిన సంక్షేమఫలాలను ఎప్పటికప్పుడు కార్మిక కుటుంబ సభ్యులకు చేరవేస్తూ సంక్షేమ అమలు కోసం వారు కీలక పాత్ర పోషిస్తారని వెల్ఫేర్ ఆఫీసర్ సేవలు కంపెనీలో చాల విలువైనవి ఎన్నటికీ కార్మిక వర్గం మరువలేనివని సత్తుపల్లి ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ తెలిపారు. సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి లో సంక్షేమ అధికారి దేవదాస్ సుమారు ( 3 ) మూడు సంవత్సరాలు ఉద్యోగులతో కలిసిమెలిసి ఆయన కార్మిక వర్గానికి సేవలు అందిస్తూ కార్మికుల మనసులో సముచిత స్థానం దక్కించుకున్న అధికారుల్లో దేవదాస్ ఒకరని వారు తెలిపారు. సంస్థ పట్ల అపారమైన గౌరవం వృతి పట్ల ప్రేమ , కార్మికులకు సేవ చేయాలనే తపన అపారమైన అనుభవం కలిగిన అధికారి బదిలీ పై వెళ్ళడం బాధాకరమైన అంశం ఐనప్పటికీ రానున్న రోజుల్లో పదోన్నతి ద్వారా సత్తుపల్లి ఏరియా కు తిరిగివచ్చి ఏరియా కార్మిక వర్గానికి మరిన్ని మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో మారుతి నగర్ రోడ్ నెంబర్ 2 లో నివాసం ఉంటున్న మెట్టు రాద, వీరయ్య అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ వైద్యం చేయించుకోగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫార్సు మేరకు 17వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ సహాయనిధి ద్వారా అమలు చేయడం జరిగింది. మున్సిపాలిటీ నాయకులు వెంపటి రవి అధ్యక్షతన ఇటు చెక్కును మెట్టి రాధా యొక్క గృహమునకు వెళ్లి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంపటి. సురేష్ , ఎర్ర.శేఖర్ రెడ్డి , శివలింగం , రామారావు , సేరెడ్డి. శ్రీనివాస రెడ్డి , ప్రసాద్ రెడ్డి , వెంపటి కోటయ్య , మెట్టి వీరయ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.



# అర్హులందరికి సంక్షేమ ఫలాలు.....

-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
-కామంచికల్ గ్రామ అభివృద్ధికి 21 కోట్ల 60 లక్షలు
-అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
-సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమ ప్రాధాన్యం
-కామాంచికల్ లో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందిస్తూ, పేదోడికి భద్రత, భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం అని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రి, ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి కామాంచికల్ గ్రామంలో 30 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత 20 నెలల్లో కామాంచికల్ గ్రామంలో 94 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు నిర్మించామని, నేడు మరో 30 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. కామంచికల్ గ్రామంలో సీసీ రోడ్లకు డ్రైయిన్ లు కూడా నిర్మిస్తామని అన్నారు. కామంచికల్ నుంచి పాపటపల్లి వరకు బీటి రోడ్డు నిర్మాణానికి 17 కోట్ల రూపాయలు, కోయచిలక వరకు బీటీ రోడ్డుకు 2 కోట్ల 10 లక్షల రూపాయలు, స్మశాన వాటిక వరకు బీటి రోడ్డుకు 90 లక్షల రూపాయలు, తీర్థాల రోడ్డు మరమ్మత్తులకు 25 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. కామంచికల్ గ్రామ అభివృద్ధికి గత 22 నెలల్లో మొత్తం 21 కోట్ల 60 లక్షలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, రైతన్నలకు మద్దతు ధరతో పాటు సన్న ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్, రేషన్ లో సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం పేదలకు సొంతింటి కార్యక్రమం విస్మరిస్తే ప్రజా ప్రభుత్వంలో మొదటి సంవత్సరం నాలుగున్నర లక్షల



ఇండ్లు మంజూరు చేశామని, ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలలో ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రాబోయే రోజులలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 30 లక్షల రూపాయలతో అంతర్గత సీసీ రోడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, కామంచికల్ గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, ఈ పనులను పంచాయతీరాజ్ శాఖ ద్వారా త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు . ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, ఇర్రిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## యువత చేతిలో దేశ ప్రగతి

**-కారేపల్లిలో డీవైఎఫ్ఐ నూతన జండా దిమ్మె ఆవిష్కరణ..**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి నవంబర్ 12)దేశ ప్రగతి యువశక్తి చేతిలో ఉందని దానిని పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని డీవైఎఫ్ష జిల్లా అధ్యక్షులు ఎస్కె.నాగులుపాష అన్నారు. డీవైఎఫ్ఐ 46వ అవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం కారేపల్లి సినిమా హాల్ సెంటర్లో నూతనంగా నిర్మించిన డీవైఎఫ్ఐ జెండా దిమ్మెను డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ఆదెర్ల వినయ్‌కుమార్ అవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగులుపాషా మాట్లాడుతూ డివైఎఫ్ఐయువత విద్యా, ఉపాధి కోసం చేగువేరా, భగత్ సింగ్ స్పూర్తితో పనిచేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు , రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి లక్ష ఉద్యోగాల పేరుతో అధికారంలోకి వచ్చి యువతను మోసం చేస్తున్నాయని విమర్శించారు. ఉన్నత చదువు చదివినా ఉద్యోగాలు లేక యువత తమ స్థాయికి తగిన ఉద్యోగం దొరకక సంఘవిద్రోహ శక్తులుగామారుతున్నారని, మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలపై డీవైఎఫ్ఐ పోరాడుతుందని, యువత అందుకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్తెనపల్లి నరేష్, జిల్లా నాయకులు కొర్లపాటి రాజేష్, మిట్టగనుపుల సాంబ, గజ్జల సంపత్, ఆదేర్ల నాగరాజు,ఎస్కె.సలీం, వాడపల్లి ఉపేందర్, కాకాటి పఅద్వి, కాకాటి సాయి, హరి నాయక్, అహ్మద్ పాష, శ్రీధర్, ఎస్ నరేష్, రావుల వెంకటేష్, తుమ్మల నాగేశ్వరరావు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## బాలలలో సృజనాత్మక శక్తి వెలుగులోకి వస్తుంది

**-యంఈవో.చలపతిరావు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
పోటీల వలన బాలలలో దాగి ఉన్న సృజన్మాతక శక్తి వెలుగులోకి వస్తుందని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు పేర్కొన్నారు.మండల కేంద్రంలో భక్తరామదాసు సర్వీస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో బాలల దినోత్సవం ను పురష్కరించుకుని విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించారు. బాలలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.పాటలు, నృత్యాలు ఇతరత్రా పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులు బాల్యం నుంచే చదువు తో పాటు, క్రీడలలో రాణించేలా తయారు చేయాలని సూచించారు.చాచా నెహ్రూ యెక్క గొప్ప తనం ను వివరించారు.ఈ కార్యక్రమంలో పాలడుగు పూర్ణచందర్ ప్రసాద్,షేక్ ఖాసింసాహెబ్,చిన్న కృష్ణ, భువనాసి దుర్గారావు,కొర్లకుంట్ల నాగేశ్వరరావు,సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## గువ్వల కృష్ణ నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**
బుధవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ 28వ వార్డు కి చెందిన గువ్వల. కృష్ణ (63), అనారోగ్య సమస్యల కారణంగా నిన్న సాయంత్రం తుదిశ్వాస విడిచారు.స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ వారి స్వగృహం వరంగల్ క్రాస్ రోడ్ నందు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం తన సొంత నిధులు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి అలాగే వారి ఆత్మకి శాంతి కలగాలని భగవంతునికి ప్రార్థించారు.అలాగే వారి కుటుంబాన్నీ ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి. వెంకన్న, హుస్సేన్, రమేష్, స్వామి,రమణ, భద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## జిన్నింగ్ మిల్లు క్రయవిక్రయాలు సక్రమంగా జరగాలని అధికారుల ఆదేశించిన

**-అడిషనల్ డైరెక్టర్ లక్ష్మీబాయి**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**
ఖమ్మం రూరల్ మండలం లో బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఖమ్మం మరియు మద్దులపల్లి పరిధిలోని సాయి బాలాజీ జిన్నింగ్ మిల్ తల్లంపాడు మరియు జి ఆర్ ఆర్ జిన్నింగ్ మిల్లు పొన్నెకల్లు వద్దకు CCI వారికి పత్తి విక్రయించడానికి వచ్చిన రైతులతో మార్కెటింగ్ శాఖ సంచాలకులు లక్ష్మీబాయి అడిషనల్ డైరెక్టర్ 2 పురం రవికుమార్ మరియు జాయింట్ డైరెక్టర్ ఉప్పల శ్రీనివాసరావు తో కలిసి క్రయవిక్రయాల సమయంలోఎదురవుతున్న సమస్యలు గురించి చర్చించి, రికార్డులను పరిశీలించి , కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేటట్లు జిల్లా మార్కెటింగ్ అధికారి ఎమ్మే అలీమ్ , మరియు CCI బయ్యర్ వరప్రసాద్ , మరియు మార్కెట్ కమిటీ సిబ్బందికి అప్రమత్తంగా ఉండాల్సిందిగా ఆదేశించినారు.

## కరాటే పోటీలలో సత్తా చాటిన రమేష్ స్కై స్కూల్



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
జాతీయ స్థాయి కరాటే పోటీలలో రమేష్ స్కై స్కూల్ విద్యార్థుల ప్రతిభను చాటారు. పెనుబల్లి మండలం రమేష్ స్కై స్కూల్ కి చెందిన విద్యార్థులు ప్రతిభ ఆయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా వారు ఆదివారం దేవరకొండ నల్గొండ జిల్లాలో నిర్వహించిన కరాటే పోటీలలో కటా విభాగంలో ఎనిమిదో తరగతి చదువుతున్న పెరుమాళ్ళ సాత్విక్ అండర్– 14 జూనియర్స్ కటా విభాగంలో ప్రథమ స్థానం, జూనియర్ విభాగంలో పెరుమాళ్ళ రిత్విక్ ద్వితీయ స్థానం సాధించారు. ఈ విజయంతో కరాటే మాస్టర్ మరకాల రేవంత్ ను, గెలుపొందిన విద్యార్థులను రమేష్ స్కై స్కూల్ కరెస్పాండెంట్ కురువేటి లలిత భవాని ,ప్రిన్సిపాల్ కురువేటి రమేష్ బాబు , పీ.టి సుధీర్ మరియు , స్కూల్ యాజమాన్యం పత్యేక అభినందనలు తెలిపారు.

## అందరికీ ఆదర్శంగా నిలచేలా చదవాలి

- వందమంది విద్యార్థులకు చేయూతగా హెల్పింగ్ హ్యాండ్స్
- స్కూల్ బ్యాగ్స్,ప్లేట్స్ అందించిన సి ఈ బిచ్చన్న
- "సూర్య"వార్తకు స్పందించిన బిటిపిఎస్ హెల్పింగ్ హాండ్స్

11లో

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



భద్రాద్రి కొత్తగూడెం
గురువారం 13 నవంబర్ 2025



### జూబ్లీహిల్స్
# గెలుపు మాదే..

- ఓటమి భయంతో దిగజారి మాట్లాడుతున్న సీఎం
- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా

**మణుగూరు ఆర్ సి, తతసూర్య (మేజర్ న్యూస్)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని..బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక మౌనిక రెస్టారెంట్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ ఎన్నికల ఫలితాలు తరువాత రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు మారుతాయన్నారు.ఎన్నికల కోసం దొంగ ఓట్లు సృష్టించి, గందర గోళం చేసిన అధికార పార్టీ అయినా స్థానిక ప్రజలు మాత్రం బిఆర్ఎస్ పార్టీకే పగ్గం కట్టారని ఆయన అన్నారు. మా పార్టీ సర్వే ప్రకారం కాంగ్రెస్ బిజెపి పార్టీల పై నూటికి నూరు శాతం అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నామని జోస్యం చెప్పారు. ఓటమి భయం తో మా రాజ్యసభ సభ్యులు,ఎంపీ లపై భౌతిక దాడులు, మా నాయ కుడు కేటీఆర్ పై దిగజారి మాట్లా డటం చాలా దురదృష్టకరమన్నా రు. ఓటమి తప్పదని ముఖ్య మంత్రి దిగజారి మాట్లాడుతున్నారని ఆయ న ఎద్దేవా చేశారు. మిగతా 2లో

### అసాంఘిక చర్యలకు
# పాల్పడే వ్యక్తులను ఉపేక్షించం

- ఎస్పి రోహిత్ రాజ్
- జూలూరుపాడు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన ఎస్పీ
- స్టేషన్ లో పెండింగ్ కేసులకు సంభందించిన రికార్డుల పరిశీలన
- పెండింగ్ కేసుల విచారణను వేగవంతం చెయ్యాలని సూచన
- రాత్రుల్లో పోలీస్ పెట్రోలింగ్ చెయ్యాలి
- రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించండి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**

అసాంఘిక కార్యకలాపాలకులు పాల్పడే వ్యక్తులను ఉపేక్షించేది లేదని వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ పేర్కొన్నారు.బుధవారం జూలూరుపాడు పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పి ఆకస్మికంగా సందర్శించారు. సందర్భనలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను, పోలీస్ అధికారుల నివాస సముదాయాలను పరిశీలించారు.అనంతరం పోలీస్ స్టేషన్ లోని పలు పెండింగ్ లో ఉన్న కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్ లో ఉన్న కేసుల విచారణను వేగవంతం చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రుల్లో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని,అసాంఘిక చర్యలకు పాల్పడే వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులు పట్ల బాధ్యతగా ప్రవర్తిస్తూ వారికి న్యాయం జరిగేలా చూడాలని



పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాలు,మత్తు పదార్ధాలపై నిత్యం గ్రామాలలో ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. మిగతా 2లో

### నూరేళ్ల ముగింపు వేడుకను
# ఉత్సాహ జరుపుకుందాం..

**ఖమ్మం కేంద్రంగా సిపిఐ శత వసంతాల భారీ బహిరంగ సభ**

- 40 దేశాల నుండి తరలిరానున్న ప్రతినిధులు.
- ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ
- విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంత్ రావు




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**

ఖమ్మం కేంద్రంగా డిసెంబర్ 26న జరిగే సిపిఐ శత వసంతాల ఉత్సవ ముగింపు సభను ఉత్సాహభరితంగా జరుపుకుందామని, ఇందుకోసం కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు పిలుపునిచ్చారు. పాల్వంచ పట్టణ పరిధిలోని విగలాంగుల కొలను లోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్లో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు మున్నా లక్ష్మీ కుమారి అధ్యక్షతన జిల్లా కార్యవర్గ, మండల, పట్టణల కార్యదర్శుల సమావేశం బుధవారం జరిగింది.మిగతా 2లో



# రహదారిని పూర్తి చేయండి..

- ఏడాదిన్నారా అయినా పూర్తి కాని పనులు....
- అధికారుల నిర్లక్ష్యం పై ప్రజాల ధర్నా...
- పనులు పూర్తి కాకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరిక

**అశ్వారావుపేట ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**

అశ్వారావుపేట పట్టణంలో రహదారి పనులు సంవత్సరన్నరగా పూర్తికాకపోవటంపై గ్రామస్తులు ధర్నాకు దిగారు. పట్టణ కేంద్రంలోని ప్రధాన రహదారిపై బైఠాయించి ప్రజలు నిరసన తెలిపారు. దుమ్ము, బురదతో ఇబ్బందులు తలెత్తుతున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామస్తులు మాట్లాడు తూ రోజూ రోడ్డుపై దుమ్ము మిగతా 2లో

సూర్య



## అసాంఘిక చర్యలకు పాల్పడే వ్యక్తులను ఉపేక్షించం

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలు పోలీస్ వారికి సహకరిస్తు తమ ప్రాంతాల్లో జరిగే అసాంఘిక చర్యల సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గొప్యంగా ఉంచబడతాయని తెలిపారు.స్టేషన్ ఆవరణం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్ లొ విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి షేక్ అబ్దుల్ రెహమాన్, జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ దొబ్బల శ్రీలక్ష్మీ, ఎస్సై బాదావత్ రవి,హెడ్ కానిస్టేబుల్ లు దయానంద్, శ్రీనివాస రెడ్డి, పోలీస్ సిబ్బంది సూర్యం, వెంకట్, రామకృష్ణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ గెలుపు మాదే

(మొదటిపేజీ తరువాయి)

నాలుగు కోట్ల ప్రజానీకం సమాధానం చెప్పే రోజు వస్తుందని..ఆరోజు కాలమే నిర్ణయిస్తుందని ఆయన అన్నారు. ఒక మహిళపై గెలుపు కొరకు కాంగ్రెస్, బిజెపి, ఎంఏఎం, ఎన్నికల కమిషనర్,పోలీసులు పనిచేసినా.. మా కార్యకర్తలపై భౌతిక దాడులు చేసినా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తారన్నారు.బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆదేశాలు మేరకే నేను పని చేస్తున్నానని రేగా అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో నూతనంగా ప్రకటించిన మండల కన్వీనర్ పదవులకు జూనియర్లు సీనియర్లు అనే కాకుండా పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికే పదవులు వస్తాయని,అన్ని పరిశీలించిన తర్వాతనే పదవులు ఇస్తామని అన్నారు. స్థానిక ఎమ్మెల్యేలు కేవలం అభ్యర్థి పేరు సిఫార్ చే యడం మాత్రమే కానీ పదవులు ఎవరికి ఇయ్యాలనేది అధిష్టానం నిర్ణయిస్తుందని ఆయన తెలిపారు. త్వరలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వస్తున్నారని అన్ని సమ స్యల పరిష్కారం అవుతాయని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు కుర్రి నాగేశ్వరరావు, యాదగిరి గౌడ్, అప్పారావు, రాంబాబు ,ముత్యం బాబు,వీరన్న,రవి, శ్రీను,రంజిత్, మధు, రామకోటి, సృజన్ పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాలలో వైద్య శిబిరం

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**



మండలంలోని బద్దుతండ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో సులానగర్ ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి. కందుల దినేష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు బుధ వారం తెలిపారు. వైద్య బృందం వైద్య శిబిరం నిర్వహించి, 58 మంది బాల, బాలికలను పరీక్షించి, అవసరమైన వారికి తగిన చికిత్సను అందించడం జరిగిందన్నారు. బాలికల్లో రక్తహీనతను గుర్తించడానికి, రక్త పరీక్షలు నిర్వహించి, రక్తహీనతతో బాధపడుతున్న వారికి తగు సూచనలు చేసినట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ధరణి, నాగు బండి వెంకటేశ్వర్లు ,స్వప్న, స్టాఫ్ నర్స్ భవాని, విజయ, కవిత తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేటలో రహదారి నిర్లక్ష్యంపై ధర్నా



(మొదటిపేజీ తరువాయి)

మబ్బులు కమ్మేస్తున్నాయి, చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్యానికి గురవుతున్నారు. వ్యాపారులు కూడా నష్టపోతున్నారు. ఎన్ని సార్లు చెప్పినా అధికారులు పట్టించుకోవడం లేదని తెలిపారు.ఏడాదిన్నర క్రితం ప్రారంభమైన రహదారి పనులు సగంలో ఆగిపోయి, మధ్యలోనే పడి ఉండటం ప్రజల్లో అసంతృప్తిని పెంచింది. రాత్రి వేళల్లో రహదారి దెబ్బతిన్న ప్రాంతాల్లో ప్రమాదాలు సంభవిస్తున్నాయని, విద్యార్థులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

**-ఆదివారం లోపు తారు వేస్తాం -డీఈఈ**

నిరసన స్థలానికి చేరుకున్న డీఈఈ ప్రజలతో మాట్లాడారు. పనులు త్వరలో పూర్తి చేస్తాం, ఆదివారం కల్లా తారు వేయించేలా చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు. అయితే ఆ గడువులోపల పనులు పూర్తి చేయకపోతే మరింత తీవ్రంగా ఆందోళన చేస్తామని ప్రజలు హెచ్చరించారు.

## నూరేళ్ల ముగింపు వేడుకను ఉత్సాహ జరుపుకుందాం..

(మొదటిపేజీ తరువాయి)

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భారత దేశ స్వతంత్రాని కంటే ముందే కాన్పూర్ లో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) దేశ స్వతంత్ర సంగ్రామంలో తనదైన పాత్ర పోషించిందన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి భారత దేశానికి విముక్తి కలిగించేందుకు ఎందరో కమ్యూనిస్టు యువకిశోరాలు తన ప్రాణాలను పణంగా పెట్టారని చెప్పారు. ఆనాటి నుండి నేటి వరకు పేదలు బడుగు బలహీన వర్గాలకు ఎర్రజెండా అండగా ఉందని. భారత గడ్డపై నూరేళ్లు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని చెప్పారు. నిత్యం ప్రజలతో మమేకమై ఉన్న ఈ పార్టీ మరో వందేళ్లు కూడా మనగలదు అనడానికి ఎలాంటి సందేహం లేదని, ప్రజా క్షేత్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటాలు చేసే పార్టీలను ఎన్నేళ్లవరకైనా ప్రజలు ఆదరిస్తారని, అందుకు సిపిఐ ఏ నిదర్శనం అన్నారు. ఖమ్మం కేంద్రంగా జరిగే శతవసంతాల ముగింపు సభకు 40 దేశాల నుండి ప్రతినిధులు తరలిరానున్నారని, కవులు మేధావులు కళాకారులు ఈ వేడుకలో పాల్పంచుకుంటున్నారని చెప్పారు. ఈ జిల్లా నుండి 3000 మంది రెడ్ షర్ట్ వాలంటీర్లును కవాతు కోసం సిద్ధం చేస్తున్నాము అని, అందుకోసం జిల్లా వ్యాప్తంగా 10 కేంద్రాలలో శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తలిపారు. వేలాది మందితో నిర్వహించనున ఎర్ర కవాతుతో ఖమ్మం పట్టణం మరింత అరుణ వర్ణంగా మారనుందన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా మాట్లాడుతూ వందేళ్ల ముగింపు సందర్భంగా సుమారు 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ జరగనుందని చెప్పారు. కమ్యూనిస్టులకు కాలం చెల్లిందంటూ అవాకులు చెవాకులు పేలిన వారికి ఈ వేడుక చెంప పెట్టు కానుందాన్నారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా జీపుజాతాలు ప్రారంభం కానున్నాయని, సిపిఐ చరిత్ర, పోరాటాలను ప్రతి ఒక్కరికి తెలిపే విధంగా ఇంటింటి ప్రచారం, నిధి సమీకరణ సాగుతుందని తెలిపారు. ఈ ముగింపు సభ దేశ చరిత్రలోనే ఓ మైలురాయిగా నిలిచే విధంగా జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి లక్షలాదిగా ప్రజలను కదిలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు కే సారయ్య, సర్ రెడ్డి పుల్లారెడ్డి, రేసు ఎల్లయ్య చంద్రగిరి శ్రీనివాసరావు సాలిగంటి శ్రీనివాస్, వీసంశెట్టి పూర్ణ చంద్రరావు, వాసిరెడ్డి మురళి, ఉప్పుశెట్టి రాహుల్, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, భూక్య దాసురు, కమటం వెంకటేశ్వర్లు దేవర కొండ శంకర్ బంధం నాగయ్య మువ్వ వెంకటేశ్వర్లు తాతాజీ, మండల, పట్టణ కార్యదర్శులు ప్రజాసంఘాల జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.





## కిన్నెరసానిలో ఐటిడిఏ జోనల్ స్థాయి గిరిజన క్రీడలకు ఏర్పాట్లు పూర్తి

- క్రీడా మైదానాన్ని పరిశీలించిన జిల్లా క్రీడా అధికారి బి.గోపాల్ రావు

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**

ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశానుసారంగా ఈ నెల 18,19 తేదీలలో ప్రభుత్వ ఆదర్శ క్రీడా పాఠశాల కిన్నెరసానిలో భద్రాచలం ఐటిడిఏ 7 జోన్ల స్థాయి లీగ్ పోటీలు, ఎంపికల గిరిజన క్రీడలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఈరోజు క్రీడా పాఠశాల ప్రాంగణంలో అన్ని క్రీడలకు సంబంధించిన వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో,టెన్నికోయిట్,విలువిద్య మైదానం, 400 మీటర్ల పరుగు పందెం, బాల బాలికల కోసం వాలీబాల్, కబడ్డీ,ఖో-ఖో, విలువిద్య, అథ్లెటిక్స్,చెస్ టెన్నికోయిట్,క్యారమ్స్ ఆట స్థలాలు సిద్ధం చేశారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 3, 4, 5 తేదీలలో వరంగల్ జిల్లా ఏటూరునాగారం ఐటిడిఏ పరిధిలో జరగనున్న రాష్ట్ర స్థాయి గిరిజన క్రీడలలో పాల్గొంటారు.ఈ కార్యక్రమంలో క్రీడల అధికారి బొల్లి గోపాల్ రావు, ఎ.ఎస్.ఓ లు కొమరం వెంకట నారాయణ, సోయం నాగేశ్వరరావు, బండ రాంబాబు,ప్రధానోపాధ్యాయులు యన్.చందు, పి డి ఎస్.బాలసుబ్రమణ్యం, పి.రాంబాబు, ఐ.గోపాలరావు, బి.మోతిలాల్, వి.ముత్తయ్య, వీరభద్రం, అంజి, కోచ్‌లు వాసు, ప్రసాద్ పాల్గొన్నారు.




## గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల
# సమస్యలు పరిష్కరించాలి

- టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)**

దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని గొంది గూడెం ఆశ్రమ పాఠశాలలో మండల అధ్యక్షుడు క్రాంతి కిరణ్, మండల ప్రధాన కార్యదర్శి పి కృష్ణయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లోని ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్, బదిలీలు, ప్రమోషన్లు, అప్ గ్రెడేషన్, పీఎఫ్ అకౌంట్లు కేటాయించడం తదితర సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించక పోతే ఈ నెల 24న ఐటీడీఏ జిల్లా కలెక్టర్, వచ్చే నెల 12న కమిషనర్ కార్యాలయం వద్ద ఆందోళన చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ సభ్యులు, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ పూజారి ఇంటి నిర్మాణం కోసం సహాయం చేస్తా

- ధాత ప్రముఖ ఐటీసీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్

**భద్రాచలం ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్)**

భద్రాచలం గోల్డ్ స్మిత్ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం పూజారి నివాస గృహ నిర్మాణం కోసం పూర్తిస్థాయిలో సహాయము అందజేస్తానని ప్రముఖ ఐటీసీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ హామీ ఇచ్చారు.ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు వ్యాపారవేత్త ఐ టి సి బిపిఎల్ కాంట్రాక్టర్ పెద్దలు పాకాల దుర్గాప్రసాద్ ని కలిసి బ్రహ్మంగారి ఆలయ పూజారి నివాస గృహ నిర్మాణం కోసం పాకాలకు తెలియజేయగా వారు సహృదయంతో స్పందించి అవసరమైనటువంటి ఇంటి నిర్మాణానికి పూర్తిస్థాయి ఇటికలను అందచే చేస్తానని తెలిపారు.ఈ నేపథ్యంలో భద్రాచలం బ్రహ్మంగారి ఆలయ కమిటీ వారు హృదయపూర్వక పాకాలకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అజీమ్ జిందా, ఆలయ నిర్మాణ కమిటీ గౌరవ అధ్యక్షులు కడియం రామాచారి, అధ్యక్షులు అనుగోజు నాగభూషణం, ఉపాధ్యక్షులు అనుగోజు నరసింహ చారి, సహాయ కార్యదర్శి బొద్దోజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 16న మున్నూరుకాపు కార్తీక వనభోజనాలు

- కులబాంధవులు భారీసంఖ్యలో హాజరై విజయవంతం చేయండి
- మున్నూరుకాపు ఇల్లందు పట్టణ అధ్యక్షులు పింగళి నరేష్



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)**

కార్తీకమాస వనసమారాధనలో భాగంగా ఈనెల 16న మున్నూరుకాపు వనభోజనాలను నిర్వహించనున్నట్లు సంఘం ఇల్లందు పట్టణ అధ్యక్షులు, కాంగ్రెస్ నేత పింగళి నరేష్ పేర్కొన్నారు.బుధవారం జరిగిన మున్నూరుకాపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 16 ఆదివారం లలితాపురం శివారు మామిడి తోటలో జరగబోయే మున్నూరుకాపు కార్తీక మాస వనసమారాధన కార్యక్రమానికి పెద్దఎత్తున ఇల్లందు నియోజకవర్గ మున్నూరుకాపు కుల బంధువులు సకుటుంబ సపరివారసమేతంగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు . ఈ సమావేశంలో మాజీ గ్రంథాలయసంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, సంఘ నేతలు ఆకుల చందర్, ఆవుల శ్రీను, చిల్ల శ్రీను, పులిసెైదులు, అడ్వకేట్ దంతాల ఆనంద్, పగడాల చందు, కామిషెట్టి దుర్గారావు, రావుల రమేష్, బక్కిసాయి, కాపు అనిల్, మహేష్, రఘువరపు రాకేష్, పెద్దినేని సాయి, మహేష్, తోట గౌతమ్, నితీష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సేవాసమితి ఉచిత నైపుణ్యాభివృద్ధి తరగతులు ప్రారంభం

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)**

సింగరేణి సేవాసమితి ఇల్లందు ఏరియా వారి ఆధ్వర్యంలో వివిధరకాల శిక్షణల కొరకు దరఖాస్తు చేసుకున్న 175మంది మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులను బుధవారం స్థానిక జేకే కాలనీలో గల బి-13 క్వార్టర్ లో సేవా అధ్యక్షురాలు వి.రమ, ఏరియా జియం వి.కృష్ణయ్యలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు రమ మాట్లాడుతూ..నిరుద్యోగ యువతీ, యువకులకు సింగరేణి సేవాసమితి చేపడుతున్న ఉపాధి అవకాశాలను అందరు సద్వినియోగం చేసుకోని స్వయం ఉపాధి పొంది తమకు టుంబాలను పోషించుకోవాలని అలాగే మహిళలు అన్నిరంగాలలో ముందుండాలని స్వయం ఉపాధికోసం సేవాసమితి అందిస్తున్న అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. అలాగే మూడునెలలు నిర్వహించే శిక్షణలకు తప్పక అందరు హాజరుకావాలని ఈ సంవత్సరం సేవాసమితి ద్వారా నాలుగు టైలరింగ్ కోర్సులు, ఒక్కమగ్గం కోర్స్ రెండు బ్యుటిషియన్ కోర్సు కొత్తగా కోయగూడెంలో కూడా టైలరింగ్ కోర్సు ఏర్పాటు చేయడం జరిగిందనీ దీనిద్వారా 175మంది మహిళలకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో డిజియం పర్సనల్ అజ్మీర తుకారాం, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ వి.అజయ్, సేవాసెక్రెటరీ సులక్షణ, సేవాసమితి సభ్యులు, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.






# శేష జీవితం ప్రశాంతంగా గడపండి : ఎస్.జె.కె. అహ్మద్

- ఏ.వి. రాఘవులుకు ఆత్మీయ వీడ్కోలు
- రిటైర్డ్ ఉపాధ్యాయులు ఏ.వి. రాఘవులుకు ఘన సన్మానం



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**

ఉపాధ్యాయుడిగా, సామాజిక సేవకుడిగా నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేసిన ఏ.వి. రాఘవులుకు తమ కుటుంబ సభ్యుల మధ్య శేష జీవితాన్నిసుఖసంతోషాలతో ప్రశాంతంగా గడపాలని నేతాజీ యువజన సంఘం, జనతా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ ఆకాంక్షించారు.బుధవారం పాల్వంచ పట్టణ పరిధి వనమా కాలనీలోని నేతాజీ యువజన సంఘం కార్యాలయంలో జనతా ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి ఏ.వి. రాఘవులుకు ఆత్మీయ వీడ్కోలు సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.జె.కె. అహ్మద్‌తో పాటు వివిధ సంఘాల నాయకులు ఏ.వి. రాఘవులును ఘనంగా సన్మానించి, కేక్ కటింగ్ చేశారు.అనంతరం ఎస్.జె.కె. అహ్మద్ మాట్లాడుతూ మూడు దశాబ్దాల క్రితం ఆంధ్ర ప్రదేశ్‌లోని కిర్లంపూడి నుండి పాల్వంచకు వచ్చి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తించిన ఏ.వి. రాఘవులుకు, పాఠశాలలో బోధనతోపాటు నిరుపేద విద్యార్థులకు ఉచిత ట్యూషన్లు చెప్పి వారి భవిష్యత్తు మెరుగుపడేలా కృషి చేశారన్నారు.పదవీ విరమణ అనంతరం జనతా ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శిగా సేవలు అందిస్తూ సామాజిక కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషించారని తెలిపారు. నేతాజీ యువజన సంఘం, జనతా ఫౌండేషన్ చేపట్టిన ప్రతి సేవా కార్యక్రమంలోను చురుకుగా పాల్గొంటున్న రాఘవులు క్రమశిక్షణ,స్నేహపూర్వకతతో అందరిమన్ననలు పొందారని కొనియాడారు. ప్రస్తుతం వయోభారం దృష్ట్యా తన సొంత ఊరు కిర్లంపూడికి వెళ్తున్న ఏ.వి. రాఘవులుకు తన కుటుంబ సభ్యులతో సంతోషంగా, ప్రశాంతంగా శేష జీవితం గడపాలని కోరారు.ఈ కార్యక్రమంలో జై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సయ్యద్ రషీద్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు ఎం.డి. మంజూర్, తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి వేముల కొండలరావు, సీనియర్ వైద్యులు డాక్టర్ నామా బుచ్చయ్య, నేతాజీ యువజన సంఘం సభ్యులు సయ్యద్ సుమాన్, సయ్యద్ అక్బర్, జిల్లేపల్లి స్టాలిన్, ఎం.డి. బాబర్, ఓం ప్రకాష్, వేల్పాది, జె.రమణ, గద్దర్ భాష, ఎం.డి. రావూఫ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



## గారపాటి పుట్టినరోజు సందర్భంగా అన్న ప్రసాదాలకు రూ.లక్ష 116లు వితరణ

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)**

ఈనెల 21వ తేదీన మండల పరిధిలోని మందలపల్లి గ్రామ వాసి ఫీడ్ దా నీడ్ సేవా సంస్థ చైర్మన్, మందలపల్లి గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ గారపాటి సూర్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు నిత్య అన్న ప్రసాదాలను నిర్వహించే క్రమంలో రూ 1లక్ష 116 లను ఆలయ ఈఓ నల్లం సూర్యచక్రధర రావుకు బుధవారం గారపాటి సూర్యనారాయణ అనురాధ దంపతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయం లో గారపాటి దంపతులు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ దిశలోనే ఆలయ అర్చ కులు సాంప్రదాయ పూర్వకంగా ఆలయంలో అర్చనలు జరిపించి శాలువాతో ఘనంగా సన్మానించారు. శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం ఆలయ కమిటీ వారు గారపాటి సూర్యనారాయణ దంపతులకు అభినందనలు తెలిపారు.

# యూత్ కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

యూత్ కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్ పిలుపునిచ్చారు.బుధవారం మండలపరిధిలోని విద్యానగర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో యువజన కాంగ్రెస్ ఇల్లందు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ హాజరైయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గ, టేకులపల్లి ఇల్లందు మండల పరిధిలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరలోనే భర్తీ చేయాలని, రానున్న రోజుల్లో జరగబోయే జిల్లా ఎక్స్టెండెడ్ మీటింగ్ ను విజయవంతం చేయాలని, యూత్ కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీలు కసనబోయిన రామ్మూర్తి, గులాం మతిన్, పల్లి ప్రణయ్, ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఈసం లక్ష్మణ్, జనరల్ సెక్రెటరీ తేజావత్ ఉమేష్, మండల అధ్యక్షులు పూనెం మధు, వాంకుడోత్ శ్రీకాంత్, ఉపాధ్యక్షులు చిలువేరు చంద్రశేఖర్, పూనం వెంకటేష్, పోరండ్ల నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# మాస్ లైన్ నాయకులపై పోలీసుల అక్రమ కేసులు ఎత్తివేయాలి

- సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు

**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా) కొమరారం నాయకుల పై పోలీసులు అక్రమంగా పెట్టిన కేసులను బే షరతుగా ఎత్తి వేయాలని మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు.పండిన పంటలు అతివృష్టి మూలాన తడిసి ముద్దయి, రంగు మారి నానా అవస్థలు పడతా ఉంటే సీపీఐ (ఎం. ఎల్) మాస్ లైన్, అఖిల భారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో అక్టోబర్ 10 వ తేదీ నుండి రైతు వ్యతిరేక విధానాలపై ధర్నా కార్యక్రమాలు నిర్వహించగా అక్రమంగా అరెస్ట్ చేయడం తగదని అన్నారు. అధికారులను మొదలుకొని, మండల అధికారులు వరకు సమస్యలను దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు. మొక్కజొన్న ఎక్కువగా పండిస్తున్న ఏరియాలో ఇల్లందు మండలంలో కొమరారం, సుదిమల్ల, ముకుందాపురం, రొంపేడు ఈ సెంటర్లలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, వివిధ రూపాలలో ఉద్యమాలు నిర్వహించారనీ అన్నారు. ప్రధానంగా కొమరారంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని, రైతు పండించిన ప్రతి ఒక్క గింజను ఈ కేంద్రం ద్వారానే కొనుగోలు చేయాలని, మధ్య దళారుల దోపిడీని అరికట్టాలని కోరారు.





## కొండం వెంకన్న ను పరామర్శించిన కొత్వాల

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)**

పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్ తల్లి,కొండం వెంకమ్మ ఇటీవల మరణించారు.పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాథపురం గ్రామం లో ఆమె కుమారుడు అయోధ్య బాబు గృహంలో ఆమె చిత్రపటానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు.ఆమె కుమారులు కొండం పుల్లయ్య, కొండం అర్జునరావు,కొండం వెంకన్న, కొండం అయోధ్య బాబు ,లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బద్ది కిషోర్,పైడిపల్లి మహేష్, గద్దల రమేష్,మాలోత్ నందా నాయక్,చౌగాని పాపారావు, వై వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## జనగణన సర్వేకు సహకరించాలి

-తహశీల్దార్ గోపాలకృష్ణ

**మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య(మేజర్ న్యూస్)**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ఇంటింటి జనగణన, ఇంటి గణన సర్వేను పకడ్బందీగా చేపట్టాలని పినపాక తహశీల్దార్ గోపాలకృష్ణ పేర్కొన్నారు. బుధవారం పినపాక మండల పరిధిలోని గోపాలరావుపేట, పినపాక, ఈ బయ్యారం గ్రామాల పరిధిలో పరిధిలోని పలువురి ఇండ్లకు వెళ్లి సమగ్ర సర్వేను పరిశీలించి స్వయంగా డోర్లకు నంబర్లు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగణన సర్వేకు ప్రజలందరూ సహకరించి పూర్తి వివరాలు అందజేయాలని కోరారు.పూర్తిగా ఉపాధ్యాయులతో, ప్రభుత్వ అధికారులతో ఈ సర్వే నిర్వహించబడుతుందని తెలిపారు.

# మూడు దశల పోరాటాలను జయప్రదం చేయండి

**గుండాల,సూర్య (మేజర్ న్యూస్)**

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై మూడు దశల పోరాటాలను జయప్రదం చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు గుమ్మడి సమ్మయ్య పిలుపునిచ్చారు. బుధవారం(శంబునిగూడెం) కాచనపలి ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై తక్షణమే ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు. రెండవ దశలో ఈ నెల 24 తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఐటీడీఏ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం,డిసెంబర్ 12న కమిషనర్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన ఉంటుందన్నారు. పండిట్ పీఈటీ పోస్టులను అప్ గ్రేడ్ చేయాలని, సీఆర్టీ, డైల్వేజ్ వర్కర్లకు మినిమమ్ టైమ్ స్కేల్ ఇవ్వాలని, రెగ్యులర్ చేయాలని, పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని వీటితో పాటు పలు సమస్యల పరిష్కారానికి మూడు దశల పోరాటాలను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు కుర్సం వెంకటేశ్వర్లు, రమేష్, నాగేశ్వర రావు, నారాయణ, రామయ్య, రమేష్, రవి, రాణి, సుకన్య, విజయ్, రాము, గణేష్, ఇందిర, పద్మ, కౌసల్య, సంధ్యారాణి, కవిత తదితరులు పాల్గొన్నారు.




# మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యలు పరిష్కరించండి : సిఐటియు

- కార్మికుల బిల్లులు చెల్లించాలని జిల్లా అధ్యక్షులు బ్రాహ్మాచారి డిమాండ్
- సిఐటియు మండల కన్వీనర్ గా బోడా అభిమిత్ర ఎన్నిక

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**

మండల కేంద్రంలోని కామ్రేడ్ కంగాల బుచ్చయ్య భవన్ లో బుధవారం సిఐటియు మండల మహాసభ జరిగింది. సిఐటియు మండల మహాసభ పూణేం ఝాన్సీ అధ్యక్షతన నిర్వహించారు. సభను ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులకు సంబంధించిన నాలుగు నెలల బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు కిరాణా షాపుల్లో అప్పు చేసి పిల్లలకు భోజనాలు పెడుతున్నారని,ఆగస్టు నెల నుండి నేటి వరకు కార్మికులకు బిల్లులు అందలేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు మంజూరు చేయాలని లేని పక్షంలో సిఐటియు జిల్లా వ్యాప్తంగా పోరాటానికి పిలుపునిస్తుందని హెచ్చరించారు.అనంతరం సిఐటియు మండల నూతన కన్వీనర్ గా బోడ అభిమిత్ర ను మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు నీలిమ, వెంకటలక్ష్మి,రాజ్యలక్ష్మి,తిరుపతమ్మ, విజయలక్ష్మి పాల్గొన్నారు.






సూర్య
విద్యార్థులకు
ఆసరాగా
ఉపాధ్యాయులు



# అందరికీ ఆదర్శంగా నిలచేలా చదవాలి

- వందమంది విద్యార్థులకు చేయూతగా హెల్పింగ్ హ్యాండ్స్
- స్కూల్ బ్యాగ్స్,ప్లేట్స్ అందించిన సి ఈ బిచ్చన్న
- "సూర్య"వార్తకు స్పందించిన బిటిపిఎస్ హెల్పింగ్ హాండ్స్

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

విద్యార్థులు అందరికీ ఆదర్శంగా ఉండేలా చదువుకోవాలని బిటిపిఎస్ సి ఈ బిచ్చన్న స్పష్టం చేశారు. మణుగూరు మండలం తిర్లాపురం,బెస్తగూడెం పాఠశాలల వందమంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, భోజనం ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు.సెప్టెంబర్ 20 వ తేదీన సూర్య దినపత్రికలో ప్రచురితమైన "విద్యార్థులకు ఆసరాగా ఉపాధ్యాయులు"వార్తకు బిటిపిఎస్ ఉద్యోగస్తులచే సామాజిక సేవలో ముందుండే హెల్పింగ్ హాండ్స్ స్పందించారు. వలస గిరిజన గ్రామమైన పెద్దిపల్లి గ్రామం నుండి 20 మంది విద్యార్థులు చదువుకు దూరంగా ఉండడాన్ని గమనించిన తిర్లాపురం ఉపాధ్యాయులు అంతా కలిసి విద్యార్థులకు ఒక ఆటోను నియమించి రవాణా ఖర్చులు కూడా భరిస్తూ వస్తున్నారు.ఈ కథనాన్ని సూర్య పత్రిక ద్వారా తెలుసుకున్న సీ ఈ బిచ్చన్న 20 మంది విద్యార్థులకు మాత్రమే కాకుండా పాఠశాలలో ఉన్న 75 మంది విద్యార్థులకు అందరికీ సాయం చేయాలని నిర్ణయించారు.వెంటనే విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, భోజనం ప్లేట్లు, గ్లాసులను ఏర్పాటు చేశారు. అంతే కాకుండా ప్రక్కనే ఉన్న బెస్తగూడెం పాఠశాలలోని మరో 25 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులను సమకూర్చి.. బుధవారం విద్యార్థులందరికీ చేయూతగా నిలిచారు.బిటిపిఎస్ ఉద్యోగుల సహకారంతో చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు వసతులు,పాఠశాలకు కనీస సౌకర్యాలు, విద్యార్థులకు చేయూతగా ఉంటామన్నారు.ఎంతో మంది మేధావులు ఎన్నో అవమానాలు ఎదుర్కొని ప్రపంచంలోనే అత్యున్నత స్థాయిలో నిలిచారన్నారు. ప్రపంచ జ్ఞాని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఎందరికో ఆదర్శమని అలాంటి మహానుభావున్ని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు కష్టపడి చదవాలని కోరారు.

**-ఉత్సాహంతో గాయకులుగా మారిన సిఈ**

తిర్లాపురం పాఠశాల విద్యార్థులతో మమేకమైన బిటిపిఎస్ సి ఈ బిచ్చన్న కొద్దిసేపు చిన్నపిల్లాడిలా మారారు.వాళ్ళతో కేరింతలు కొడుతూ విద్యార్థుల్లో ఉత్సాహం నింపారు.కార్యక్రమంలో మాట్లాడిన అనంతరం గాయకులుగా మారి ఉత్సాహంగా సందేశాత్మక పాటలు పాడి అందరినీ ఉత్సాహ పరిచారు.అనంతరం గ్రామంలోని ప్రజలు కొందరు సీ ఈ కి వినతిపత్రాలను సమర్పించారు. కార్యక్రమంలో డిఈ మురళీకృష్ణ, ఏడిఈ లు సత్యనారాయణ మూర్తి,రమణ,రత్నం,సాధిక్



పాషా,సుగుణాకర్, హె చ్ఎం లు ఈ.బాలరాజు, డి. పద్మ,గ్రామ కార్యదర్శి ఆర్.హారిక, టి.సీత,అనూష, ఉపాధ్యాయులు కె.నారాయణ స్వామి, సి హెచ్.రామ స్వామి,ఎం. సీతారాములు,ఐ. రమేష్,బి.సుజాత, వై.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలి

**-ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

ఇందిరమ్మ ఇండ్లపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కన కయ్య మండల అధికారులకు సూ చించారు. 5లక్షల 80వేలతో ఎం పీడీవో కార్యాలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి బుధ వారం శంకుస్థాపన చేశారు.టేకులపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మండ లంలో ఇందిరమ్మ ఇండ్లు వివిధ దశల్లో నిలిచి ఉన్న వాటిపై అధికారులతో పంచాయతీల వారీగా వివరాలు తెలుసుకున్నారు. సందర్భంగా వారు మాట్లాడారు. లబ్ధి దారు లకు అవగాహన కల్పించాలని, ఆర్థికంగా నిలిచి ఉన్న ఇండ్ల కు ఎలా ముందుకు సాగాలో సూచనలు చేయాలన్నారు. ఇంది రమ్మ ఇండ్లు త్వరగా కంప్లీట్ చేసే దిశగా ముందుకు సాగాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయించాలని అధికారులను హెచ్చరించారు. డ్వాక్రా గ్రూపుల ద్వారా రూ 1 లక్ష అందజేసి ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారులకు సహకారం అందజేయాలని అధికారులకు సూచించారు. రైతు లు దళారులను నమ్మి మోసపోవద్దని, ఏర్పాటుచేసిన కౌంటర్లో అమ్ముకోవాలని తెలిపారు. వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులందరికీ పరిహారం అందజేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను తక్కువ రేటు వచ్చేలా స్థానికంగా ఉన్న ఇసుకను వాడుకోవాలని ఎమ్మార్వో కు సూచించారు. అక్రమ ఇసుకను హరికట్టలని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయ కులు కోరం సురేందర్, పిఎసిఎస్ బేధంపూడి చైర్మన్ లక్కినేని సురేందర్రావు, ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్, తాసిల్దార్ వీరభద్రం, ఎంపీడీవో మల్లీశ్వరి ఉన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించండి : సిఐటియు

- కార్మికుల బిల్లులు చెల్లించాలని జిల్లా అధ్యక్షులు బ్రాహ్మచారి డిమాండ్
- సిఐటియు మండల కన్వీనర్ గా బోడా అభిమిత్ర ఎన్నిక

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**




మండల కేంద్రంలోని కామ్రేడ్ కంగాల బుచ్చయ్య భవన్ లో బుధవారం సిఐటియు మండల మహాసభ జరిగింది. సిఐటియు మండల మహాసభ పూణేం ఝాన్సీ అధ్యక్షతన నిర్వహించారు. సభను ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులకు సంబంధించిన నాలుగు నెలల బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు కిరాణా షాపుల్లో అప్పు చేసి పిల్లలకు భోజనాలు పెడుతున్నారని,ఆగస్టు నెల నుండి నేటి వరకు కార్మికులకు బిల్లులు అందలేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు మంజూరు చేయాలని లేని పక్షంలో సిఐటియు జిల్లా వ్యాప్తంగా పోరాటానికి పిలుపునిస్తుందని హెచ్చరించారు.అనంతరం సిఐటియు మండల నూతన కన్వీనర్ గా బోడ అభిమిత్ర ను మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు నీలిమ, వెంకటలక్ష్మి,రాజ్యలక్ష్మి,తిరుపతమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలి

- ఎర్రగుంట పిహెచ్సి వైద్యాధికారి ప్రియాంక

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**






దోమల కుట్టకుండా ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రియంక సూచించారు.మండల పరిధిలోని గుంపెన హెచ్ కాలనీ శివారులోని ఇటుక బట్టీల ప్రాంతంలో బుధవారం ఎర్రగుంట పిహెచ్సి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి అనారోగ్యానికి గురి అయిన చత్తీస్గడ్ వలస ఆదివాసి లకు వైద్య పరీక్షలు చేసి మందుల పంపిణీ చేశారు. గర్భిణీలు బాలింతలు పిల్లలకు సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం వలన దోమలు చేరుతాయని, దోమలు కుట్టడం వలన డెంగ్యూ, చికెన్ గునియా, మలేరియా, వంటి వ్యాధులు వస్తాయని, దోమ కాటు వల్ల వచ్చే వ్యాధులు రాకుండా ఉండాలంటే తప్పనిసరిగా దోమతెరలు వాడాలని, అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్యం చేయించుకోవాలాన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ప్రకాష్ రావు, రాందాస్, రాణి, ఆశాలు, తదితరులు ఉన్నారు.

# గిరిజన సంక్షేమ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

• టిపిటిఎఫ్ రాష్ట్ర అకడమిక్ సెల్ మెంబర్ మునిగడప రామాచారి

**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**




గిరిజన విద్యారంగ సమస్యలను ఉపాధ్యాయుల, ఉద్యోగుల, వర్కర్ల పెండింగ్ సమస్యలన్నీ పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర అకాడమిక్ సెల్ సభ్యులు మునిగడప రామాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాచలంలోని గిరిజన సంక్షేమ బాలికల, బాలుర పాఠశాలలో మధ్యాహ్న భోజనం విరామ సమయంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖలోని పాఠశాలలలో పనిచేస్తున్న ద్వితీయ శ్రేణి భాషా పండితుల, పీఈటీల పోస్టుల స్కూల్ అసిస్టెంట్ స్థాయికి ఉన్నతీకరించి వారికి పదోన్నతులు ఇవ్వాలని, సిఆర్టిలకు, డైలీ వేజ్ వర్కర్లకు, ఔట్సోర్సింగ్ వర్కర్లకు రెగ్యులరైజ్ చేసి మినిమం టైం స్కేల్ ఇవ్వాలన్నారు. రాష్ట్రంలోని అన్ని గిరిజన సంక్షేమ హాస్టల్ లను ఆశ్రమ పాఠశాలలుగా కన్వర్ట్ చేయాలని, కన్వర్టెడ్ ఆశ్రమ స్కూళ్లకు నూతన ఆశ్రమ పాఠశాలలకు పోస్టులు మంజూరి చేయాలని, తదితర 16 సంవత్సరముల పెండింగ్ సమస్యలన్నింటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.గత రెండు దశాబ్దాలుగా పేరుకు పోయి ఉన్న దీర్ఘకాలిక సమస్యలపై ఉపాధ్యాయులు, ఉద్యోగులు వర్కర్ల అసంతృప్తిని దృష్టిలో ఉంచుకొని, తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్రవ్యాప్తంగా మూడు దశల పోరాట కార్యక్రమాలను తీసుకోవడం జరిగిందని తెలిపారు. మొదటి దశలో అన్ని ఆశ్రమ పాఠశాలల ముందు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని, ఈనెల 24న గిరిజన సంక్షేమ జిల్లా కార్యాలయాల, ఐటీడీఏ ల ఎదుట నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా డిసెంబర్ 12వ తేదీన హైదరాబాదులోని గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని ఈ మొత్తం నిరసనల, ధర్నాల కార్యక్రమానికి అధిక సంఖ్యలో సంఘాలకు అతీతంగా ఉపాధ్యాయులు, ఉద్యోగులు, వర్కర్లు హాజరై నిరసనల, ధర్నాల నూ విజయవంతం చేయటం ద్వారా మన సమస్యలు సాధించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బి ప్రకాష్ రావు, రఘునందన్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళలు తయారు చేసే ఉత్పత్తులను
# అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు కు శ్రద్ధ చూపాలి

**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)** –న్యూఢిల్లీలో మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ ఎఫైర్స్ తరపున జరిగే ట్రైబల్ బిజినెస్ కాంక్లేవ్–2025 కి గిరిజన మహిళలు సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమల ద్వారా తయారు చేసే వివిధ రకాల ఉత్పత్తులు ఇప్పపువ్వు లడ్డులు, ఇప్పపువ్వు బర్ఫీ, ఇప్పపువ్వు టీ పొడికి సంబంధించిన ప్రొడక్ట్స్ ప్రాచుర్యం లోకి తేవడానికి న్యూఢిల్లీలోని యాసో భూమి ద్వారక భవన్ లో స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం న్యూఢిల్లీలోని యాసో భూమి ద్వారక భవన్ లో గిరిజన మహిళల ఉత్పత్తులకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేసిన సమాచారం అందిన వెంటనే ఆయన మాట్లాడుతూ ఇండియా సాంస్కృతిక వైవిధ్యం సౌత్ ఆఫ్ ఇండియా నేపథ్యంలో భాగంగా మినిస్టర్ ఆఫ్ స్టేట్ గవర్నమెంట్ మోటా సహకారంతో గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ సెక్రటరీ ఆదేశాల మేరకు ఆదివాసి గిరిజన మహిళల వివిధ రకాల ఉత్పత్తులు వాటి వలన కలుగు ప్రయోజనాలు,ఇతర రాష్ట్రాల ప్రతినిధులకు ప్రజలకు తెలియజేసి ప్రాచుర్యంలోకి తేవడం కొరకు ఐటీడీఏ భద్రాచలం నుండి శ్రీ ముత్యాలమ్మ జాయింట్ లియాబిలిటీ గ్రూప్ సంబంధించిన గిరిజన మహిళలు వారు తయారు చేస్తున్న ఉత్పత్తులతో పాటు పంపించడం జరిగిందని అన్నారు. గిరిజన మహిళలు ఇప్ప పూలతో తయారుచేసిన లడ్డూలు, బర్ఫీ, టీ పొడి ఉత్పత్తులు అమ్మకాలు చేయడం జరుగుతుందన్నారు.ఈ ప్రదర్శన శాలను కేంద్ర యూనియన్, ట్రైబల్ ఎఫైర్స్ మంత్రివర్యులు




జోయల్ ఓరం సందర్శించి ఇప్పపువ్వు లడ్డూలు, బర్ఫీ, టీ పొడి కొనుగోలు చేసి ఆదివాసి గ్రామాలలో నివసిస్తున్న గిరిజన మహిళలు తయారు చేస్తున్న ఈ ప్రొడక్ట్స్ ను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా సంస్థ ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఇప్పపువ్వుతో తయారుచేసిన లడ్డులు, బర్ఫీ చాలా రుచికరంగా ఉన్నాయని మహిళలను అభినందిస్తూ ప్రతి ఒక్కరు ఇటువంటి ఆరోగ్యకరమైన ఎటువంటి కల్తీ లేకుండా తయారుచేసిన ఆహార పదార్థాలను కొనుగోలు చేసి వారు ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడిచేలా చూడాలన్నారు.ఈ ప్రోగ్రాంలో మన రాష్ట్రం నుండే కాక ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రం నుండి వచ్చిన వివిధ రకాల యూనిట్ మహిళలు స్టాల్స్ ఏర్పాటు చేసుకొని వారి యొక్క ఉత్పత్తులను అమ్మకాలు జరుపుకుంటున్నారన్నారు.భద్రాచలం ఐటీడీఏ తరపున



శ్రీ ముత్యాలమ్మ జాయింట్ లయాబిలిటీ యూనిట్ మహిళలను పంపడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిసి ఆర్,టీఏ ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ ఆఫీసర్ చరణ్, సున్నం సమ్మక్క,సున్నం ఈశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



# జనగణన సర్వేకు సహకరించాలి

• తహశీల్దార్ గోపాలకృష్ణ

**మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య(మేజర్ న్యూస్)**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ఇంటింటి జనగణన, ఇంటి గణన సర్వేను పకడ్బందీగా చేపట్టాలని పినపాక తహశీల్దార్ గోపాలకృష్ణ పేర్కొన్నారు. బుధవారం పినపాక మండల పరిధిలోని గోపాలరావుపేట, పినపాక, ఈ బయ్యారం గ్రామాల పరిధిలో పరిధిలోని పలువురి ఇండ్లకు వెళ్లి సమగ్ర సర్వేను పరిశీలించి స్వయంగా డోర్లకు నంబర్లు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగణన సర్వేకు ప్రజలందరూ సహకరించి పూర్తి వివరాలు అందజేయాలని కోరారు.పూర్తిగా ఉపాధ్యాయులతో, ప్రభుత్వ అధికారులతో ఈ సర్వే నిర్వహించబడుతుందని తెలిపారు.

# పిల్లలకు వ్యాక్సినేషన్ షెడ్యూల్ తప్పనిసరి

• వైద్యులు దుర్గా భవాని,శృతి

**మణుగూరు ఆర్ సి /పినపాక,సూర్య (మేజర్ న్యూస్)**



పిల్లలకు వ్యాక్సినేషన్ షెడ్యూల్ తప్పనిసరి అని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గా భవాని, జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు శృతి తెలిపారు. బుధవారం పినపాక,జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాక్సిన్లు ఇవ్వడం అనేది పిల్లలను కేవలం వ్యక్తిగత వ్యాధుల నుంచి రక్షించడమే కాకుండా రోగనిరోధక శక్తిని పెంచి సమాజాన్ని రక్షిస్తుందన్నారు. పోలియో, మీజిల్స్ (తట్టు), టీబీ (క్షయ),హెపటైటిస్ వంటి అనేక వ్యాధులు టీకాల కారణంగానే అదుపులోకి వచ్చాయన్నారు.అంతేకాదు ప్రాణాంతక వ్యాధుల నివారణకు రోగ నిరోధక శక్తి పెంపు ,ఆసుపత్రి ఖర్చుల తగ్గింపు, మెరుగైన బాల్యం, ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం టీకాలు తప్పనిసరిగా అవసరం అని వారు తెలిపారు. చిన్నారులను రక్షించేందుకు ప్రభుత్వం తప్పనిసరి చేసిన జాతీయ టీకా కార్యక్రమం గురించి ప్రతి తల్లిదండ్రి ఖచ్చితంగా తెలుసుకోవాలన్నారు. టీకా షెడ్యూల్ గురించి సమీపంలో గల ఆశా కార్యకర్తను గాని, పల్లె దవాఖానాల్లో గాని సంప్రదించవచ్చని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిరం తరం వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. పిల్లల ఆరోగ్య విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.

# సొంత నిర్ణయాలు వల్ల బిఆర్ఎస్ పార్టీకి నష్టం వాటిల్లుతుంది

• తాజా మాజీ కౌన్సిలర్లు

**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)-**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగకాంతా రావు కొత్తగూడెం బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జి మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు గారిని సంప్రదించకుండా మండల కమిటీలు వేయడం, సొంత నిర్ణయం వల్ల పార్టీకే నష్టం జరుగుతుందని బి.ఆర్.ఎస్ పార్టీ తాజా మాజీ కౌన్సిలర్లు రుక్మాంగదర్ బండారి, అంబుల వేణు, వేముల ప్రసాద్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. పార్టీ అధికారంలో లేకపోయినా పార్టీని వీడిపెట్టకుండా పార్టీ కి అండగా ఉంటున్న నాయకులు, కార్యకర్తల మనో ధైర్యాన్ని దెబ్బతీసే విధంగా ఈ కమిటీలు ఉన్నావని హెచ్చరించారు. పార్టీ అధిష్టానం ఈ కమిటీల విషయంలో చర్చించి, పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారన్నారు. లేని పక్షంలో కేసీఆర్, కేటీఆర్ ని కలిసి కొత్తగూడెం నియోజకవర్గం పార్టీ మండల కమిటీ విషయంలో కలవనున్నానని తెలిపారు. బి.ఆర్.ఎస్ పార్టీని అధికారం లేకున్నా పార్టీ ని బలో పేతం చేస్తూ కార్యకర్తలకు అండగా వనమా వెంకటేశ్వర రావు ఉన్నారని తెలిపారు.



## ఘనంగా భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలు నిర్వహించాలి

**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు భగవాన్ బిర్సా ముండా గిరిజన వీరుడి జయంతిని వేడుకలు గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో ఘనముగా నిర్వహించాలని, ఈ నేపథ్యంలో పాఠశాలల విద్యార్థులచేత వివిధ వేషధారణలు చేయించి బిర్షా ముండ జీవిత చరిత్ర పిల్లలకు వివరించడం జరిగిందని పాఠశాల హెచ్ఎం నరేం దర్ తెలిపారు.బుధవారం భద్రాచలం లోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో భగ వాన్ బిర్సా ముండా జయంతి ఈనెల 15 న ఉన్నందున గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులతో వివిధ పోటీలు నిర్వహణ అలాగే వైద్యశాఖ తరఫున మెడికల్ క్యాంపులు నిర్వహణ వంటి కార్యక్రమాలలో భాగంగా ఈ పాఠశాలలో విద్యార్థుల చేత వివిధ రకాల మహనీయుల వేషధారణ చేయించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అలాగే బిర్షా ముండ జీవిత చరిత్ర మరియు సంఘవిద్రోహశక్తులతో అతను పోరాడిన సన్నివేశాలను వేషధారణ రూపంలో విద్యార్థులకు చూపించి అర్థమయ్యే రీతిలో చరిత్రను వివరించి ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిఘా సంస్థల వైఫల్యమే ఎర్రకోట దగ్గర బాంబు పేలుళ్లు

- డబుల్ ఇంజన్ సర్కార్ బాధ్యత వహించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు




**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)**

నిఘా సంస్థల వైఫల్యమే ఎర్రకోట వద్ద బాంబు పేలుళ్లకు కారణమని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ఆరోపించారు.దేశ రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట సమీపంలో బాంబుపేలుడు దిగ్భ్రాంతికరమని అన్నారు. పదమూడు మంది ప్రాణాలు కోల్పోవడం, అనేక మంది క్షతగాత్రులు కావడం అత్యంత విషాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతటి అమానుష కాండను దేశమంతా ముక్తకంఠంతో ఖండించిందన్నారు. ఈ మారణహోమానికి బాధ్యులను అత్యంత కఠినంగా శిక్షించాల్సిందేనని డిమాండ్ చేశారు.గత పదేళ్లలో పుల్వామా, పహల్గాం తదితర భారీ ఉగ్రవాద దాడులు జమ్ముకాశ్మీర్‌లో జరిగాయి. తాను ముందస్తు హెచ్చరికలు చేసినా, కేంద్రంలోని హోం మంత్రిత్వశాఖ రోడ్డు మార్గంలో పంపించడం వల్లే జవాన్లు ప్రాణాలు కోల్పోయారని అప్పటి జమ్ముకాశ్మీర్ గవర్నర్ సత్యపాల్ మాలిక్ ఆవేదన వ్యక్తం చేశారనీ గుర్తు చేశారు.కేంద్ర బీజేపీ కాలం చెల్లిన భావజాలాన్ని మెదళ్లలో నింపి, అధికారానికి నిచ్చెనమెట్లుగా విద్వేషాన్ని వాడుకుని, కార్పొరేట్లకు వనరులను కట్టబెట్టే నయా ఉదారవాద విధానాలు ఉగ్రవాదానికి అండదండలందించేవేనని విమర్శించారు. దేశ భద్రత బాధ్యత కేంద్ర హోం మ ంత్రిత్వశాఖ దేన న్నారు. క నుక కేంద్ర ప్రభుత్వమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకునే బీజేపీ ప్రభుత్వం ఢిల్లీ రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో ఉందని అయినా దేశ రాజధానిలో జరిగిన ఉగ్రదాడిని అడ్డుకోవడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. బాంబు పేలుళ్లకు కారణమైన దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు.

## క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరపాలి : ఎంపీడీవో సంకీర్త్

**మణుగూరు ఆర్ సి/పినపాక, సూర్య(మేజర్ న్యూస్)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరాశ్రయులైన సొంత ఇల్లు లేని పేదల కోసం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రవేశ పెట్టిందని పినపాక ఎంపీడీవో సంకీర్త్ అన్నారు. బుధవారం పినపాక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సెక్రటరీలు, ఉపాధి హామీ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం లబ్ధిదారులను ఎంపిక చేయడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా ఈ సర్వేను నిర్వహిస్తోందన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా స్వీకరించిన దరఖాస్తుల ఆధారంగా ఈ సర్వే జరుగుతుందన్నారు. సెక్రటరీలకు మొబైల్ యాప్ ద్వారా వచ్చిన పూర్తి సర్వేను పూర్తి చేయాలని కోరారు. వారం రోజుల్లో గా ఈ సర్వేను పూర్తి చేసి పూర్తి నివేదిక అందజేయాలని కోరారు. మొబైల్ యాప్‌ను ఉపయోగించి క్షేత్రస్థాయిలో సర్వే జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఏపిఓ వీరభద్ర స్వామి, హౌసింగ్ ఏఈ గుమ్మడి వినీత, గ్రామ పంచాయతీ సెక్రటరీలు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## 14 న కొత్తగూడెం ఏరియాలో డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్

- ఐఎన్.టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)**

కొత్తగూడెం ఏరియాలో సీఎంపిఎఫ్ పెన్షనర్ల కొరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ ఈ నెల 14న కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ ఆర్.సి.ఓ.ఏ క్లబ్ లో నిర్వహించనున్నట్లు కొత్తగూడెం ఏరియా ఐఎన్.టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0 లో భాగంగా దేశవ్యాప్తంగా అన్ని సంస్థల పెన్షనర్స్ లో "డిజిటల్ సాధికారత" పెంచాలనే ఉద్దేశం తో పెన్షనర్స్ అందరూ తమ ఆండ్రాయిడ్ మొబైల్ నుండే మొబైల్ అప్లికేషన్ ద్వారా సిఎంపిఎఫ్/ సిపిఆర్ఎంఎస్ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించేందుకు అవగాహన కల్పించేందుకు క్యాంపులను నిర్వహించవలసినదిగా ఆదేశించారని అయన పేర్కొన్నారు. దానికి అనుగుణంగా సింగరేణి సంస్థ కోల్ మైన్ ప్రావిడెంట్ ఫండ్ సంస్థల ఆధ్వర్యంలో డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ ను ఈ నెల 14 న ఉదయం 10.00 గం || లకు ఆర్.సి.ఓ.ఏ క్లబ్, రుద్రంపూర్ లో నిర్వహించనున్నట్లు తెలిపారు. సిఎంపిఎఫ్ పెన్షన్ పొందుతున్న సింగరేణి మాజీ ఉద్యోగులు, సిపిఆర్ఎంఎస్ కార్డ్ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.








## సింగరేణి క్రీడాకారులు కోల్ ఇండియా స్థాయిలో రాణించాలి

- క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి
- ఇంచార్జ్ జి ఎం డి. వెంకట రామారావు

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా డబ్ల్యు పి ఎస్ అండ్ జి ఏ విభాగం ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి గాను నిర్వహించబడుతున్న కంపెనీ స్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్ పోటీలు పి.వి కాలనీ భద్రాద్రి స్టేడియంలో బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి మణుగూరు ఏరియా ఇన్‌ఛార్జ్ జనరల్ మేనేజర్ డి. వెంకట రామారావు ముఖ్య అతిథిగా హాజరై, క్రీడా పతకాన్ని ఆవిష్కరించి, టోర్నమెంట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. సభను డిజిఎం (పర్సనల్) ఎస్. రమేశ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ జిఎం మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని,శారీరక ధృఢత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. క్రీడల్లో ప్రతిభ చూపే క్రీడాకారులు రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతారని..ఆ స్థాయిలో నిలవాలంటే నిరంతర సాధన, పట్టుదల, ఆత్మవిశ్వాసం అవసరం. క్రీడాస్ఫూర్తితో పోటీలు ఆడితే తప్పక విజయాన్ని సాధించవచ్చని తెలిపారు. అలాగే సంస్థ తరఫున ఉద్యోగ క్రీడాకారుల ఉత్సాహానికి తగిన ప్రోత్సాహం ఎల్లప్పుడూ అందించబడుతుందని ఆయన హామీ ఇచ్చారు. సింగరేణి ఉద్యోగ క్రీడాకారులు కోల్ ఇండియా స్థాయిలో కూడా ప్రతిభను ప్రదర్శించి సింగరేణి కీర్తిని మరింత ఎత్తుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. సభ కార్యక్రమం అనంతరం ముఖ్య అతిథితో క్రీడాకారుల పరిచయ కార్యక్రమం జరిగిన తరువాత ఫూట్ బాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ పోటీల్లో సింగరేణి వ్యాప్తంగా వివిధ ఏరియాల నుండి అనేకమంది ఉద్యోగ క్రీడాకారులు పాల్గొన్నారు.గురువారం జరగనున్న ఫైనల్ మ్యాచ్ అనంతరం గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రదానం అందజేయనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ ఆర్. శ్రీనివాస్, ఎస్వోటూ జిఎం బి. శ్రీనివాస చారి, గుర్తింపు సంఘం ఏఐటియూసి నాయకులు మేకల ఈశ్వర్, ఐఎన్‌టియూసి వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణం రాజు, సిఎంఓఏఐ ప్రతినిధి పి. రమేశ్, ఓసి -2 సంక్షేమ అధికారి వంశీ కృష్ణ , వివిధ విభాగాల అధికారులు, స్పోర్ట్స్ సూపర్ వైజర్ కార్పొరేట్ పాసినేట్, జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ & అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్ వైజర్ జాన్ వెస్లీ, అశోక్, శ్రీనివాస్, రమేశ్, కో ఆర్డినేటర్ సిహెచ్. వెంకటేశ్వర్లు, ఉద్యోగ క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.



## మణుగూరులో బావులు ఎక్కడ సారూ..?

- సీఎంకి రేగా సూటి ప్రశ్న

**మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)**
వర్షాకాలం వరద బాధితుల కోసం ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్లపై లక్షల లీటర్ల కెపాసిటీ బావులు తవ్వించామని ప్రకటిం చారని..అయితే మణు గూరు మండలంలో ప్రధాన రోడ్డుపై బావులు ఎక్కడ ఉన్నా యని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయో గించి వరద నీటి కోసం వెతికిచ్చిన ఎక్కడ బావులు కనపడలేదని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్య క్షులు రేగా కాంతారావు అన్నా రు.వరద ఇళ్లల్లో చేరకుండా రోడ్డుపై బావులు తవ్వించి లక్షల లీటర్లు వరద నీటిని వృధా కాకుండా నిల్వ చేస్తున్నామని ముఖ్యమంత్రి ప్రక టించడంతో ఇటీవల మణుగూ రులో కూడా వరదలు వచ్చాయని మణుగూరు ప్రధాన రహదారిపై పరిశీలించడం జరిగిందని అయన అన్నా రు. వరంగల్, హైదరాబాద్ లాంటి నగరాల్లో కాకుండా మణు గూరులో కూడా బావులు ఉన్నాయేమో వాటర్ డిటెక్టర్ ద్వారా చూసామన్నారు. పట్టణం తోపాటు గ్రామాలకు కూడా ఇబ్బంది కలగకుండా నీటిని నిలువ చేయడానికి బావులు తవ్వుతుంటే ఎంత డబ్బు ఖర్చ యిందో మాకు తెలియపరచా లని..తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కెసిఆర్ నుండి బావుల కోసం నిధులు సమకూరుస్తామని, తాము సహకరిస్తామని రేగా అన్నారు. నిధుల కోసం స్థానిక ఎమ్మెల్యే ని కూడా కలవడానికి మీ సిద్ధమే అని తేల్చి చెప్పారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చాలి

- చేయూత,నిరుద్యోగ భృతి,యువ వికాసం పథకాల అమలులో జాప్యం
- రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తుందన్న తెదేపా నేత ఆరెం రామయ్య
- ఎస్సి,ఎస్టి,బీసీ,మైనారిటీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలుగుదేశం పార్టీ వైరా నియోజక వర్గ నాయకులు ఆరెం రామయ్య డిమాండ్ చేసారు. మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద బుధవారం జరిగిన తెలుగుదేశం పార్టీ నాయకుల సమావేశంలో రామయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గుర్తు చేసారు. ఎన్నికల హామీల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే వృద్దులు వితంతు వులు ఒంటరి మహిళలకు చేయూత పథకం ద్వారా రూ 4 వేలను ఇస్తామని ప్రకటించి అధి కారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా.. అమలు చేయడంలో విఫలమైంద న్నారు.యువ వికాసం పథకంలో విద్యార్థులకు ఐదు లక్షల విద్య భరోసా ఇస్తామని ప్రకటించిం దని,ప్రతి మండల కేంద్రంలో తెలంగాణ ఇంట ర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తామన్న హామీ అమలకు నోచుకోలేదన్నారు. నిరుద్యోగ నిర్మూలన చేస్తామని హామీ ఇచ్చి యువతకు



ఉపాధి కల్పించలేదని, నిరుద్యోగ యువతకు నాలుగువేల నిరుద్యోగ భృతిని ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ విడుదల చేయడంలో రేవంత్ ప్రభుత్వం జాప్యం చేస్తుంద న్నారు.మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతినెల రూ 2500 ఇస్తామని ప్రకటించి రాష్ట్ర మహిళలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని రామయ్య పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు విద్యా జ్యోతుల పథకం ద్వారా పదిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు పదివేల రూపాయలు,ఇంటర్ పాసైన విద్యార్థులకు 15వేల రూపాయలు,డిగ్రీ పాసైన విద్యార్థులకు రూ 25 వేలు,పీజీ విద్యార్థులకు ఒక లక్ష,ఎం ఫిల్ పిహెచ్డి,పిహెచ్డి పాసైన విద్యార్థులకు రూ 5 లక్షలు ఇస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ హామీని నిలబెట్టుకోవడంలో విఫ లమయ్యారని రామయ్య ఆరోపించారు. ఆచర



ణకు నోచుకోని హామీలతో రాష్ట్ర ప్రజలను మభ్య పెడుతున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజాక్షేత్రంలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆరెం రామయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలు గుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మనుబోలు కోటంరాజు,మండల నాయకులు చలమల గోవిందు, కొండెం వెంకటేశ్వర్లు, పొదిలి రామారావు, రోకటి నరసింహారావు, సట్టు నర సింహారావు, బెల్లంకొండ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తిర్లాపురం ప్రజల దాహార్తిని తీర్చండి



- పైపులైన్లు ఏర్పాటు చేయండి
- బిటిపిఎస్ సి ఈ కి సెక్రటరీ హారిక వినతి

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**
తిర్లాపురం గ్రామంలో మంచినీటి సరఫరా కోసం నిర్మించిన పైపు లైన్లు నాసిరకంగా నిర్మించడం వల్ల గ్రామ ప్రజలు మంచినీరు లేక నానా ఇబ్బందులు పడుతు న్నారని గ్రామస్తుల సౌకర్యార్థం నాణ్యమైన పైపులైన్లు నిర్మించి మంచినీటి సౌకర్యం కల్పించా లని పంచాయతీ కార్యదర్శి ఆర్.హారిక బుధవారం బిటిపిఎస్ సి ఈ బిచ్చన్నకు వినతిపత్రం అందజేశారు. బిటిపిఎస్ రైల్వే లైన్ నిర్మాణంలో వాటర్ పైపులైన్లు పూర్తిగా ధ్వసం అయ్యాయని వాటి స్థానంలో కాంట్రాక్టర్ పైపులైన్లు నిర్మించా రని కానీ నాసిరకంగా నిర్మించ డం వల్ల పైపులైన్లు లీకేజీలు ఎక్కువగా ఉన్నాయని, మరమ్మ త్తులు చేసినా ఫలితం లేదని పేర్కొన్నారు. సదరు కాంట్రాక్టర్ స్పందించడం లేదని సెక్రటరీ వినతిపత్రంలో వివరించారు.

### డబ్ల్యూపిఎస్, జిఏ వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్
## ఆధ్వర్యంలో రీజినల్ క్రికెట్ పోటీలు

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)**
కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియాలో డబల్యూపిఎస్ అండ్ జిఏ వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రీజినల్ క్రికెట్ పోటీను రుద్రంపూర్ లోని ప్రొఫెసర్ జయశం కర్ గ్రౌండ్స్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ క్రీడాకారులం దరూ క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని, కొత్తగూడెం ఏరియాకి కంపెనీ లెవెల్, కోల్ ఇండియాలో పాల్గొన్ని అధిక సంఖ్యలో బహు మతులు గెలచి, కొత్తగూడెం ఏరియా ప్రతిభ చూపాలని క్రీడలో పాల్గొనుటకు వచ్చిన క్రీడా కారులకు తెలియజేశారు, క్రికెట్ క్రీడా వ్యక్తిగత ప్రదర్శనతో ఆధారపడి ఉండదని, సమిష్టి కృషితో ఏ జట్టు అయితే ఉత్తమ ప్రదర్శన ఇస్తుందో ఆ జట్టు మాత్రమే వారు ఆడిన క్రీడా విజేతగా నిలుస్తారని ఇదే స్ఫూర్తితో సింగరే ణిలో కూడా కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను సమిష్టి కృషితోనే సాధించగలమని క్రీడల్లో పాల్గొనకు వచ్చిన ఉద్యోగులకు తెలియజేశారు.అనంతరం జిఎం, యూనియన్ ప్రతినిధులతో కలిసి క్రికెట్



క్రీడాకారులకు కరచలనంతో అభివాదం చేస్తూ క్రీడాలలో పాల్గొనే వారికీ వక్తిగత స్వలాభలకు పోకుండా పాజిటివ్ ధోరణితో సమిష్టిగా ఆడాలని ఎటువంటి దెబ్బలు తగలకుండా రక్షణతో ఆడాలని క్రీడాకారులకు తెలియజే శారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె. గట్టయ్య, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డివైపిఎం జి.హరీష్ (హానరరీ సెక్రటరీ), ఎం.సి. పోస్నెట్ అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైసర్, ఆర్గనై జింగ్ సెక్రటరీ కార్పొరేట్, కొత్తగూడెం ఏరియా స్పోర్ట్స్ కో– ఆర్డినేటర్ భూక్యా.భీముడు,



జనరల్ కెప్టెన్ బి. వెంకటేశ్వర్లు, క్రికెట్ కెప్టెన్ సిహెచ్. సాగర్, క్రీడలలో పాల్గొన్న క్రీడాకా రులు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## జనరల్ అసిస్టెంట్ ట్రైనీ డిసిగ్నేషన్ కోసం కృషి

- ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకుమార్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)**
భవిష్యత్తులో బదిలీ వర్కర్ అనే డిసిగ్నేషన్ లేకుండా జనరల్ అసిస్టెంట్ ట్రైనీ డిసిగ్నేషన్ కోసం కృషిచేస్తున్నామని గుర్తింపు సంఘం ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకుమార్ ఒక ప్రకటనలో వెల్లడించారు.గుర్తింపు సంఘం ఒత్తిడివల్ల గడిచిన 2024 సంవత్సరంలో మైన్స్ మరియు డిపార్ట్మెంట్స్ లో 190/240 మాస్టర్స్ పూర్తి చేసిన బదిలీవర్కర్లకు ఏరియా వారీగా జనరల్ అసిస్టెంట్ గా క్రమబద్ధీకరణ చేస్తూ వివరాలు వివరాలు వెల్లడించిన యాజమాన్యం.రామగుండం-2: 299 మంది, భూపాలపల్లి: 252 మంది,శ్రీరాంపూర్: 236 మంది, రామగుండం-3 & అడ్రియాల: 167 మంది,రామగుండం-1: 162 మంది, మందమర్రి: 65 మంది,కార్పోరేట్: 21 మంది, కొత్తగూడెం: 21 మంది, మణుగూరు: 18 మంది,బెల్లంపల్లి: 11 మంది, ఇల్లందు: 6 మంది మొత్తం 1258 మంది బదిలీ వర్కర్లకు జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1గా క్రమబద్ధీకరణ లెటర్లు ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

## ఏరియాలో సర్ఫేస్ ఖాళీలను భర్తీ చేయాలి

- హెచ్ఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ ప్రసాద్




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)**
కొత్తగూడెం ఏరియాలో సర్ఫేస్ ఖాళీలను భర్తీ చేయాలని, మేనేజ్మెంట్ అలసత్వం వ్యవహరిస్తున్నారని హెచ్ఎంఎస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గడిపల్లి కృష్ణ ప్రసాద్ అన్నారు. బుధవారం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన యూనియన్ నాయకుల సమావేశంలో అయన మాట్లాడారు. సత్తుపల్లి లో డిప్యూటేషన్ పై పనిచేస్తున్న కొంతమంది కార్మికుల డిప్యూటేషన్ రద్దుచేసి తిరిగి పివికే 5 మైన్ కి పంపే ఆలోచన లో భాగంగా కేవలం ఎల్ హెచ్ డి నడపడానికి ఆథ్ధరైజేషన్ ఉంది అన్న కారణంగా పనిగట్టుకుని మరీ కొంత మంది నీ టార్గెట్ చేస్తున్నారన్నారు. డిప్యూటేషన్ లో ఉన్న కార్మికులలో వీరిని మాత్రమే పిలవడం వెనక అంతరార్థం ఏమిటని ప్రశ్నించారు. ఒకవేళ ఇలాంటి చర్యలు చేపడితే సహించేది లేదని సంవత్సరాల తరబడి అక్కడ పని చేస్తున్న కార్మికులకు అక్కడే ఉద్యోగం నిర్వహించే అవకాశం కల్పించాలని హెచ్ఎంఎస్ యూనియన్ గా డిమాండ్ చేస్తున్నామన్నారు.టెక్నీషియన్ లకు పారదర్శకత లేని సర్ఫేస్ కౌన్సిలింగ్ నిర్వహించడం వల్ల కార్మికుల్లో వ్యతిరేకత రావడంతో దానిని సరిచేసి ఫీల్ అప్ చేయాల్సిన అధికారులు, నాయకులు ఒప్పుకోవట్లేదని మాట్లాడ్డం హాస్యాస్పదంగా ఉందన్నారు. వెంటనే ఇచ్చిన సర్కులర్ ప్రకారం గా ఆఫీస్ ఆర్డర్లను ఇష్యూ చేయాలని హెచ్ఎంఎస్ యూనియన్ గా డిమాండ్ చేసారు. డిప్యూటేషన్ల విషయాని కొస్తే డిప్యూటేషన్ దందా కు చరమగీతం పడాల్సిన మేనేజ్మెంట్ పైరవీ కారులకు వత్తాసు పలుకుతూ డిప్యూటేషన్ల పరంపర కొనసాగుతూనే ఉందని ఆరోపించారు. సర్ఫేస్ ఖాళీలను ఫిలప్ చేయకుండా డిప్యూటేషన్ లకు వంత పాడడం ఏంటి అని, ఇకనైనా డిప్యుటేషన్ దందాను బందు చేసి పర్మినెంట్ కౌన్సిలింగ్ ఏర్పాటు చేసి సర్ఫేస్ పోస్టులను ఫిల్ అప్ చేయాలని డిమాండ్ చేసారు.ఈ సమావేశంలో బ్రాంచ్ సెక్రటరీ ఆసిఫ్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, ఆర్ సి హెచ్ పి పిట్ సెక్రెటరీ పూర్ణచందర్, హెచ్ఎంఎస్ సీనియర్ నాయకులు సత్యనారాయణ, సత్తుపల్లి సమంత పిట్ సెక్రెటరీ నరసింహారావు, పి వి కే ఫై అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ నవీన్ ,నాయకులు కన్వీనర్ గౌస్, సాయి, సందీప్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ హమీద్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో నిందితులకు జైలు శిక్ష

**అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్)**
అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 14 మంది నిందితులను పోలీసులు బుధవారం దమ్మపేట మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. విచారణ అనంతరం న్యాయమూర్తి వారిలో ఇద్దరికి నాలుగు రోజుల జైలు శిక్ష, మరో ముగ్గురికి రెండు రోజుల జైలు శిక్షను విధించారు. అదేవిధంగా మిగిలిన తొమ్మిది మందిపై ఒక్కో కేసుకు 500చొప్పున జరిమానా విధించారు.మొత్తం 14 కేసులు నమోదు కాగా, పోలీసుల వివరాల ప్రకారం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదకరమని, ఇలాంటి వారిపై చర్యలపై కఠిన చర్యలు కొనసాగుతాయని తెలిపారు. రోడ్డు భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఎస్హెచ్‌జి గ్రూపు మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులకు విశేష ఆదరణ

**భద్రాచలం ఐటిఏపీఓబి, రాహుల్..**
**భద్రాచలం ఆర్సి సూర్య (మేజర్ న్యూస్)**




హైదరాబాద్ శిల్పారామంలో జరుగుతున్న భారత్ సమ్మిట్ కార్యక్రమంలో భాగంగా భద్రాచలం ఐటిడిఏ ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ యూనిట్ గిరిజన మహిళలు, డిఆర్ డి ఏఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులకు విశేష ఆదరణ లభించిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం హైదరాబాదులోని శిల్పారామం లో ఆదివాసి గిరిజన మహిళలు ఏర్పాటు చేసిన వివిధ రకాల ఉత్పత్తులకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేసి ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నట్లు ఆయన ఫోన్ ద్వారా తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన మహిళలు ఏర్పాటు చేసిన అటవీ ఉత్పత్తుల స్టాల్స్ సందర్శకులను ఎంతో ఆకట్టుకుం టున్నాయని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ఆదేశానుసారం గిరిజన ఉత్పత్తులను ఖండంతరాలకు విస్తరింప చేయడానికి జిల్లా మహిళా సమైక్య మహిళలే కాక ఐటీడీఏ నుండి గిరిజన మహిళలు పాల్గొని తమ ఉత్పత్తులను మాదాపూర్ లోని శిల్పారామంలో జరిగే భారత సమ్మిట్ కార్యక్రమంలో ఇల్లందు మండలం మహిళలు పిండి వంటల ప్రదర్శన, అలాగే వెదురు,సిమెంట్తో తయారుచేసిన సాంప్రదాయ కథలు, కోయ కల్చర్ కు సంబంధించిన ఆర్ట్స్, ఫుడ్ క్రాఫ్ట్,ఇప్పపువ్వు లడ్డులు, ఇప్పపువ్వు బర్ఫీ, ఇప్పపువ్వు టీ పొడి, పొంగర్ పచ్చళ్ళు, కరక్కాయ పొడి ఎమ్మెస్ ఎం ఎ యూనిట్ ద్వారా ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుందని, సినీ ప్రముఖులు, సందర్శకులు కూడా కొనుగోలు చేసి గిరిజన మహిళల అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ డిపిఎం నాగజ్యోతి, గడల తయారీదారుడు కృష్ణమూర్తి, ఐటీడీఏ ఎస్ఎంఎస్ఎంఈ మహిళలు రామమ్మ, లలిత, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.





## తిర్లాపురం ప్రజల దాహార్తిని తీర్చండి

- తిర్లాపురం ప్రజల దాహార్తిని తీర్చండి
- పైపులైన్లు ఏర్పాటు చేయండి- బిటిపిఎస్ సి ఈ కి సెక్రటరీ హారిక వినతి

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**
తిర్లాపురం గ్రామంలో మంచినీటి సరఫరా కోసం నిర్మించిన పైపులైన్లు నాసిరకంగా నిర్మించడం వల్ల గ్రామ ప్రజలు మంచినీరు లేక నానా ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తుల సౌకర్యార్థం నాణ్యమైన పైపులైన్లు నిర్మించి మంచినీటి సౌకర్యం కల్పించాలని పంచాయతీ కార్యదర్శి ఆర్.హారిక బుధవారం బిటిపిఎస్ సి ఈ బిచ్చన్నకు వినతిపత్రం అందజేశారు. బిటిపిఎస్ రైల్వే లైన్ నిర్మాణంలో వాటర్ పైపులైన్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని వాటి స్థానంలో కాంట్రా క్టర్ పైపులైన్లు నాసి రకంగా నిర్మించడం వల్ల పైపులైన్లు లీకేజీలు ఎక్కువగా ఉన్నాయని, మరమ్మత్తులు చేసినా ఫలితం లేదని పేర్కొన్నారు. సదరు కాంట్రాక్టర్ స్పందించడం లేదని సెక్రటరీ వినతిపత్రంలో వివరించారు.





# మంద రంజిత్ కుమార్‌కు డాక్టరేట్ ప్రధానం

- ఎనర్జీ సిస్టమ్స్ పై పరిశోధన చేసిన రంజిత్
- గ్రామీణ స్థాయి నుంచి ఎదిగిన రైతు బిడ్డ
- శుభాకాంక్షలు తెలిపిన మాలమహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య
- పలువురి ప్రశంశలందుకున్న మంద రంజిత్ కుమార్

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**
జెఎన్టియుహెచ్ జేఏసీ చైర్మన్,మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద రంజిత్ కుమార్ కు డాక్టరేట్ డిగ్రీ పొందారు.తెలంగాణ రాష్ట్రంలోని ప్రతిష్టాత్మకమైన సాంకేతిక విద్యాసంస్థ జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ(జెఎన్టియుహెచ్) హైదరాబాద్ వారు ఎనర్జీ సిస్టమ్స్ విభాగంలోరంజిత్ కుమార్ చేసిన పరిశోధన కు డాక్టరేట్ డిగ్రీని ప్రకటించారు. డిజైన్,ఎనాలిసిస్ అఫ్ ఎస్పీవీ సిస్టమ్స్ ఫర్ హైయెర్ ఎలక్ట్రికల్ ఔటపుట్ విత్ డిఫరెంట్ ఎంపీపీటీ టెక్నిక్యూస్ అనే అంశంపై రంజిత్ విలువైన పరిశోధన చేసారు.ఈ పరిశోధనను విశ్వవిద్యాలయ డైరెక్టర్ డాక్టర్ కె విజయ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో విజయవంతంగా పూర్తి చేశారు.ఈ పరిశోధనలో మంద రంజిత్ కుమార్ సోలార్ ఎనర్జీ ద్వారా గరిష్ట విద్యుత్ ఉత్పత్తి (మాక్సిమమ్ పవర్ జనరేషన్) ఎలా సాధ్యమవుతుందో ఎస్పీవీ (సోలార్ ఫోటో వాల్టెక్) ప్యానెల్స్ సహాయంతో లోతుగా విశ్లేషించారు.తన పరిశోధన ఫలితాల ద్వారా ప్రస్తుత విద్యుత్ అవసరాలకు ప్రత్యామ్నాయంగా సౌర శక్తి (సోలార్ ఎనర్జీ) భవిష్యత్తులో అత్యంత విశ్వసనీయమైన శక్తి వనరుగా అవతరించనుందని నిరూపించారు.

## మంద రంజిత్ కుమార్ కుటుంబం నేపథ్యం,విద్యా అర్హత వివరాలు

రంజిత్ కుమార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జూలురుపాడు గ్రామానికి చెందిన వ్యవసాయ నేపథ్యం కలిగిన మంద పుల్లయ్య కుమారుడు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జూలూరుపాడు లోని ప్రభుత్వ పాఠశాల జడ్పిహెచ్స్ లో ప్రాథమిక విద్యనభ్యసించి 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించి మండలంలో రెండవ ర్యాంక్ సాధించారు.అనంతరం కొత్తగూడెం నలందా జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్‌లో 1000 మార్కులకు 920 మార్కులు సాధించి,ఎంసెట్ ద్వారా పాల్వంచ లోని ఆడమ్స్ ఇంజనీరింగ్ కాలేజీలో ఈఈఈ (ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్) విభాగంలో బిటెక్ సీటు పొందారు.బిటెక్ అభ్యసిస్తున్న సమయంలోనే ఆల్ ఇండియా గేట్ పరీక్షలో అద్భుత ర్యాంక్ సాధించి,జేఎన్‌టీయూహెచ్ విశ్వవిద్యాలయంలో ఎంటెక్ సీటు పొందారు.ఎంటెక్ ను జేఎన్‌టీయుహెచ్ లో విజయవంతంగా పూర్తి చేసిన అనంతరం ఆల్ ఇండియా గేట్ ర్యాంక్ ఆధారంగా జేఎన్‌టీయూహెచ్ లో పీహెచ్డీ ప్రవేశం పొందడం ఆయన విద్యా ప్రయాణంలో మరో గొప్ప ఘట్టంగా నిలిచింది.విద్యార్థి జీవితంలో ఆయన కేవలం విద్యార్థిగా మాత్రమే కాకుండా విద్యార్థి నాయకుడిగా ఎదిగి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతరం అండగా నిలిచారు.విశ్వవిద్యాలయంలోని టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బంది,విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తూ, జేఎన్‌టీయూహెచ్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులై విలువైన సేవలు అందించారు.అనంతరం జేఎన్‌టీయూహెచ్ జేఏసీ చైర్మన్ పదవిని చేపట్టారు.విద్యార్థి ఉద్యమాలతో పాటు తన పరిశోధనలో కూడా పట్టుదలతో కొనసాగి నేడు డాక్టరేట్ డిగ్రీ సాధించడం ఆయన కృషి,క్రమశిక్షణ,అంకితభావానికి ప్రతీకగా నిలిచిందని పలువురు ప్రశంశించారు.అంతేకాకుండా మంద రంజిత్ కుమార్ తన సామజిక వర్గాన్నే కాకుండా.అనేక వర్గాల ప్రజలతో మంచినడవడికను కొనసాగిస్తూ,తన పుట్టిన కమ్యూనిటీకి న్యాయం జరిగేలా అనేక పోరాటాలు చేశారు.సమాజంలోని అన్ని వర్గాలతో సమానమైన సంబంధాలు కొనసాగిస్తూ,ఐక్యత,సామాజిక సమానత్వం కోసం తనదైన రీతిలో కృషి చేస్తున్నారు.తన విద్యా ప్రయాణం మాత్రమే కాదు, సమాజం పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత ప్రశంసనీయం.తన మాల కమ్యూనిటీ అభ్యున్నతి కొరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించి,సమాజ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారు.జేఎన్‌టీయూహెచ్ జేఏసీ కమిటీ,మాల మహానాడు రాష్ట్ర కమిటీ తరపున మంద రంజిత్ కుమార్ కు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులోఇంకా మరెన్నో ఉన్నత శిఖ



రాలను అధిరోహించాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## శుభాకాంక్షలు తెలిపిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య

డాక్టరేట్ డిగ్రీ పొందిన రంజిత్ కుమార్ ను మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య,రాష్ట్ర అధ్యక్షుడు బి వెంకటేశ్వర్లు,ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య శుభాకాంక్షలు తెలుపుతు అభినందించారు.యూనివర్సిటీ లోని బోధన,బోధనేతర సిబ్బంది శుభాకాంక్షలను తెలియజేసారు.

# వ్యవసాయ ఆధునిక పరికరాలను వినియోగించండి




- అధిక దిగుబడులు సాధించండి
- వ్యవసాయ యాంత్రీకరణ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే

**మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)**
రైతులు వ్యవసాయ ఆధునిక పరికరాలను వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం ప్రజాభవన్ క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం (ఎస్ ఎం ఏ ఎం) 2025-26 సంవత్సరానికి గాను పినపాక నియోజకవర్గంలోని ఏడు మండలాలకు కేటాయించబడిన వ్యవసాయ యంత్ర పరికరాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఆధునిక పరికరాలను వినియోగించి పంట దిగుబడులను పెంచుకోవాలని సూచించారు. వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా శ్రమ తగ్గి, ఉత్పత్తి సామర్థ్యం



పెరుగుతుందని ఆయన తెలిపారు.కార్యక్రమంలో మణుగూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు తాతారావు, ఏవోలు రాహుల్ రెడ్డి, చటర్జీ, ఏఈవోలు నాగేశ్వరరావు, కొమరం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.